జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 141 విశాఖపట్నం | మంగళవారం 24 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

# జీవో 1 పై కీలక పరిణామం..

## సస్పెన్షన్ కొనసాగించేందుకు కోర్టు నిరాకరణ..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1 పై హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వం జారీ చేసిన ఈ జీవోపై విధించిన సస్పెన్షన్‌ను కొనసాగించేందుకు హైకోర్టు నిరాకరించింది. జీవో నెంబర్ 1 పై సోమవారం నాడు కోర్టు వాదనలు జరుగగా.. ధర్మాసనం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. అయితే, ఈ జీవోపై వేసిన మిగిలిన పిటిషన్లు అన్నింటిపై మంగళవారం నాడు విచారణ జరుపనుంది హైకోర్టు. రేపు వాదనలు విన్న తరువాత తుది తీర్పు వెలువరించనుంది ధర్మాసనం.

రోడ్లపై సభలను నిషేధిస్తూ జీవో నెంబర్ 1..

రోడ్లపై సభలను నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 1ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టుని ఆశ్రయించారు. దీంతో 23 వరకు జీవోను సస్పెండ్ చేసింది న్యాయస్థానం. సోమవారం మరోసారి వాదనలు జరిగాయి. అయితే జీవో సస్పెన్షన్‌పై నేటితో గడువు ముగస్తున్నందున.. మళ్లీ పొడగించాలంటూ పిటిషనర్లు చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం తోసిపుచ్చింది.



## ఆర్ అండ్ బి శాఖపై జగన్ సమీక్ష

అమరావతి: ఆర్ అండ్ బిశాఖపై సీఎం జగన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ పూర్తిగా బాగు చేయాలని సీఎం ఆదేశించారు. కొత్తగా వేస్తున్న రోడ్లను నాణ్యతతో వేయాలని ఆయన సూచించారు. ఏడేళ్ల పాటు రోడ్లు పాడవ్వకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను కూడా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులు ప్రజల ముందుకు తీసుకెళ్లాలని జగన్ సూచించారు.

# ఏపీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ బదిలీ..



అమరావతి:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో సీఐడీగా ఏడీజీగా ఎన్. సంజయ్‌ని నియమించింది. అదే సమయంలో సునీల్ కుమార్‌ను జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## అక్కడ రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు మించిన సమస్యే లేదు: రాహుల్‌గాంధీ



శ్రీనగర్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపు దశకు చేరుకుంది. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన యాత్ర.. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు వివిధ రాష్ట్రాలను చుడుతూ చివరకు జమ్ముకశ్మీర్‌కు చేరుకుంది. కశ్మీర్‌లోనే రాహుల్‌గాంధీ తన యాత్రను ముగించనున్నారు. ఈ క్రమంలో ఇవాళ జమ్ములోని సత్వార్ పట్టణానికి రాహుల్ భారత్ జోడో యాత్ర చేరింది. ఈ సందర్భంగా కశ్మీర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రాహుల్‌గాంధీ.. జమ్ముకశ్మీర్‌లో రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు మించిన సమస్యే లేదని వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లో రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ తన సర్వశక్తులను ఒడ్డుతుందని అన్నారు. అంతకుముందు రాహుల్‌గాంధీ జమ్ము నగరంలోని శ్రీ రఘునాథ్‌జీ ఆలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తన భారత్ జోడో యాత్రను కొనసాగించారు.

# లోకేష్ పాదయాత్రకు అనుమతి







అమరావతి: తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుంచి యువగళం పేరుతో పాదయాత్ర చేపడుతున్న విషయం తెలిసిందే. ఈనెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు కుప్పంలో నారా లోకేష్ యాత్ర మొదలవుతుంది. 400 రోజులపాటు 4000 కిలోమీటర్లు ఈ పాదయాత్ర కొనసాగనుంది. 100 నియోజకవర్గాలలో ఈ పాదయాత్ర సాగనుంది. అయితే ఈ పాదయాత్రకు పోలీసు శాఖ నుంచి అనుమతిపై కొంతవరకు టీడీపీ శ్రేణుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. అయితే తాజాగా లోకేష్ పాదయాత్రకి అనుమతి ఇస్తూ పోలీసు శాఖ ఆదేశాలు ఇచ్చింది. కానీ కొన్ని షరతులతో కూడిన అనుమతులు ఇచ్చింది పోలీస్ శాఖ. నిబంధనలకు లోబడి పాదయాత్ర జరగాలని స్పష్టం చేసింది. పాదయాత్రలో ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పోలీసులు సూచించారు. టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని జిల్లా ఎస్పీ రిషాంత్ స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. నిబంధనలకు లోబడే పాదయాత్ర జరగాలని నారా లోకేష్, టీడీపీ క్యాడర్‌కు సూచించారు. ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని ఎస్పీ రిషాంత్ సూచించారు.

**జగన్ పాలనపై నారా లోకేశ్ ఫైర్..**

ఏపీ సర్కార్ పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. విశాఖపట్నంలోని మధురవాడ మిథిలాపురి కాలనీలో ఓ విలువైన స్థలం ఖాళీ చేయాలంటూ సిఐడి ఒత్తిడి చేస్తుందని, ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని కార్యాలయానికి పిలిపించుకొని మరీ బెదిరింపులకు దిగుతున్నారని ఆందోళన చెందుతున్నారు కల్లుగీత కార్మికుల కుటుంబాలు. ఇదే విషయంపై ట్విట్టర్ వేదికగా వైసీపీ ప్రభుత్వం పై టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ మండిపడ్డారు. "జగన్ రెడ్డి పాలనలో సిఐడి పేరు "క్రైమ్ ఇన్వాల్మెంట్ డిపార్ట్మెంట్" గా మార్చేశారు. చివరికి సివిల్ కేసుల సెటిల్మెంట్లు, కబ్జాలకి సిఐడిని అడ్డా చేశారు. సిఐడి పేరు వింటేనే జనం భీకొట్టేలా ఉంది తీరు. ఏ నెంబర్ అక్యూజ్డ్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం విశాఖ పాత మధురవాడలో కల్లుగీత కార్మికులపై బెదిరింపులకు దిగారో సీఐడీ సమాధానం చెప్పాలి. 20 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడానికి సీఐడీని గూండా గ్యాంగుల్లా వాడటం సైకో పాలనలో చూస్తున్నాం. పేద గీతకార్మికులపై ఖాకీకావరం చూపుతోన్న సీఐడీకి దమ్ముంటే దసపల్లా భూములు కబ్జా చేసినోళ్లను పట్టుకోవాలి" అని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు నారా లోకేష్.

## పుల్వామా ఉగ్రదాడి, సర్జికల్ స్ట్రైక్స్‌పై పార్లమెంట్‌లో నివేదిక ఊసే లేదు : దిగ్విజయ్ సింగ్



న్యూఢిల్లీ : 2019 పుల్వామా ఉగ్రదాడిపై లేదా 2016లో పాకిస్తాన్‌పై చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్‌పై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ పార్లమెంట్‌లో ఎలాంటి నివేదిక సమర్పించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసత్యాలను ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర జమ్ము కశ్మీర్‌లో అడుగుపెట్టిన క్రమంలో మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పుల్వామాలో 40 మంది మన సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారని, సైనిక సిబ్బందిని ఎయిర్ లిఫ్ట్ చేయాలని ప్రధాని మోదీని సీఆర్‌పీఎఫ్ అధికారులు కోరినా ఆయన నిరాకరించారని, ఈ వైఫల్యం ఎలా చోటుచేసుకుందని దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు. పుల్వామాపై ఇప్పటివరకూ పార్లమెంట్ ముందు నివేదికను సమర్పించలేదని దిగ్విజయ్ సింగ్ పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్ జరిగిందని చెబుతున్న పాలకులు అందుకు ఆధారాలను మాత్రం చూపడం లేదని మండిపడ్డారు. కమలనాథులు కేవలం అసత్యాలను మాత్రమే ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం కూడా జమ్ము కశ్మీర్లో ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయని దిగ్విజయ్ సింగ్ పేర్కొన్నారు. రాజౌరీ, జమ్ములో జరిగిన ఉగ్ర దాడులను ఖండిస్తున్నామని అన్నారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు తగ్గాయని మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అవాస్తమని చెప్పారు. బాంబు పేలుళ్లు, ఎంపిక చేసుకున్న లక్ష్యాలపై దాడులు మరోసారి పేట్రేగాయని దిగ్విజయ్ సింగ్ తెలిపారు.

## అరుణాచల్‌లో ఆర్మీ చీఫ్ పర్యటన..

### సరిహద్దులో భద్రత సన్నాహాల పరిశీలన



అరుణాచల్: ఇండియన్ ఆర్మీ చీఫ్ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. చైనా సరిహద్దులో భద్రతకు సంబంధించిన సన్నాహాలను పరిశీలించారు. సరిహద్దులోని ఇండియన్ పోస్టులను సందర్శించారు. భారత జవాన్ల అంకితభావాన్ని ఆయన మెచ్చుకున్నారు. తవాంగ్‌లో చైనా సైనిక దళాలతో భారత సైన్యం తలపడిన ఆరు వారాల తర్వాత భారత్ సైన్యాధికారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. చైనా జవాన్లను భారత భూభాగంలోకి రాకుండా అడ్డుకున్న 43 రోజుల అనంతరం ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే అరుణాచల్‌ప్రదేశ్‌కు వచ్చారు. లైన్ ఆఫ్ ఆక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వద్ద ఉన్న భారత్‌కు చెందిన పోస్ట్‌లను సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న జవాన్లతో మాట్లాడారు. సరిహద్దులో భద్రత సన్నాహాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ఇక్కడ విధుల్లో ఉన్న భారత ఆర్మీ అకింతభావం, అప్రమత్తత, కర్తవ్యం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో కూడా ఇదే విధంగా భద్రత చర్యలు కొనసాగిస్తారని ఆశిస్తున్నానని వారితో చెప్పారు. ఈ సందర్భంగా మనోజ్ పాండే మీడియాతో మాట్లాడుతూ, సరిహద్దులో తలెత్తిన ఏడు విషమ సమస్యల్లో ఐదింటిని పరిష్కరించినట్లు చెప్పారు. ఇప్పటికైతే సరిహద్దులో పరిస్థితి అదుపులోనే ఉన్నదని, అయితే, ఎప్పుడైనా అనూహ్యంగా మారే అవకాశాలుంటాయన్నారు. గత ఏడాది డిసెంబర్ 9 వ తేదీన చైనా సైనికులు తవాంగ్ ప్రాంతంలో మన భూభాగంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. వీరిని ఇండియన్ ఆర్మీ జవాన్లు సమర్ధంగా అడ్డుకున్నారు. 17 వేల అడుగుల ఎత్తులో ఉన్న యాంగ్ట్సే వద్ద భారత్ పోస్టును తొలగించేందుకు చైనా సైనికులు పెద్ద సంఖ్యలో చొరబాటుకు యత్నించారు. వీరిని మన సైనికులు తిప్పికొట్టడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో ఆరుగురు భారత సైనికులు గాయపడ్డారు. పలువురు చైనా జవాన్ల ఎముకలు విరిగిపోయినట్లు సమాచారం.

## రాజస్థాన్ అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేల అరుపులు..

### ప్రసంగం మధ్యలోనే ఆపి వెళ్లిపోయిన గవర్నర్



రాజస్థాన్ :అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బీజేపీ సభ్యుల అరుపులు, కేకల మధ్య ప్రారంభమయ్యాయి. గవర్నర్‌ను ప్రసంగించకుండా బీజేపీ సభ్యులు అడ్డుకున్నారు. వీరికి ఆర్ఎల్‌పీ సభ్యులు కూడా తోడయ్యారు. వీరి అరుపులు ఎంతకూ ఆగకపోవడంతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించకుండానే సభను వీడి వెళ్లిపోయారు. ఆర్ఎల్‌పీ సభ్యుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. వారిని ఒకరోజుపాటు సస్పెండ్ చేశారు. గవర్నర్‌కు అవమానం జరుగుతున్నదంటూ గగ్గోలు పెట్టే బీజేపీ నేతలు.. రాజస్థాన్‌లో మాత్రం గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడి అవమానించారు. రాజస్థాన్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వేడివేడిగా మొదలయ్యాయి. గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా ప్రసంగం ప్రారంభించగానే ప్రతిపక్ష నేత గులాబ్‌చంద్ కటారియా లేచి నిల్చుని పేపర్ లీక్‌పై విచారణ జరపాలంటూ డిమాండ్ చేశారు. దాంతో ఒక్కసారిగా బీజేపీ సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ హంగామా సృష్టించారు. వీరికి ఆర్ఎల్‌పీ సభ్యులు కూడా తోడవడంతో గవర్నర్ ప్రసంగానికి ఆటంకాలు ఏర్పడ్డాయి. దాంతో గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా తన ప్రసంగాన్ని అర్ధాంతరంగాముగించి సభ నుంచి నిష్క్రమించారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా గందరగోళం కొనసాగింది. బీజేపీ, ఆర్ఎల్‌పీ సభ్యుల ఆందోళన సద్దుమణగకపోవడంతో స్పీకర్ డాక్టర్ సీపీ జోషి సభను అదుపులో పెట్టేందుకు సహకరించాలని కోరారు. బీజేపీ సభ్యులు తమతమ స్థానాల్లోకి వెళ్లి కూర్చోగా.. ఆర్ఎల్‌పీకి చెందిన ముగ్గురు సభ్యులు మాత్రం వెల్‌లోనే కూర్చుండిపోయారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# రాజ్యాధికారంలో కీలక పాత్ర పోషించే దిశగా ఉద్యమించాలి





చీరాల, జనవరి 23, ప్రజాపాలన : రాష్ట్రవ్యాప్తంగా పలునియోజక వర్గాలలో అధిక సంఖ్యలో ఉన్న చేనేత సామాజిక వర్గ తొగట వీర క్షత్రియ కుల బాంధవులకు ఆశించిన స్థాయిలో, చట్టసభలలో అవకాశం దక్కటం లేదని, రాబోయే ఎన్నికలలో, రాజ్యాధికారంలో కీలక పాత్ర పోషించే దిశగా ఉద్యమించాలని, తొగట వీర క్షత్రియ కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెూడెం. వీరాంజనేయప్రసాద్, బొమ్మిశెట్టి కృష్ణ మూర్తి లు పిలుపునిచ్చారు. చీరాల మండలం, ఈపూరుపాలెం పంచాయతీ, పద్మనాభునిపేట నందలి చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణం సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం, చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి శీలం వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయ ప్రసాద్, కృష్ణమూర్తి, సంఘ రాష్ట్ర వ్యాప్త ప్రముఖులు తదితరులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పది నియోజకవర్గాలకు పైగా అవకాశం ఉన్నా, ఆయా రాజకీయ పార్టీల వారు, సీటు కేటాయించకపోవడం, కేవలం మనలో ఐక్యత లేకపోవ డమే కారణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, చేనేత సామాజిక వర్గంలోని అన్ని వర్గాలను, ఏకత్రాటి పైకి తీసుకువచ్చేలా రథయాత్ర నిర్వహించి, చట్టసభలలో కీలకపాత్ర పోషించటమే లక్ష్యంగా, రాష్ట్ర వ్యాప్తంగా, అన్ని జిల్లాలలో కమిటీలు, ఏర్పాటు చేస్తున్నామన్నారు. చట్టసభలలో ఏ రాజకీయ పార్టీ అయితే అధిక సంఖ్యలో మనకి సీట్లు కేటాయిస్తారో, ఆ రాజకీయ పార్టీ కే మద్దతు అంద జేస్తామని స్పష్టం చేశారు. మాయ మాటలతో మభ్యపెట్టి, ఇంకా మోసగిస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఏ రాజకీయ పార్టీ అయినా సరే, జనాభా దామాషా ప్రకారం, ఖచ్చితంగా తమకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షుడిగా శీలం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా గంజి పురుషోత్తం... బాపట్ల జిల్లా సంఘ గౌరవాధ్యక్షుని గా, చేనేత ఐక్యవేదిక కార్యదర్శి శీలం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుని గా గంజి పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా నీలం శ్రీను, రెబ్బా నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా పోసా. ఆంజనేయులు, కోశాధికారిగా బొమ్మిశెట్టి సురేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులుగా బండారు శ్రీను, కొప్పు రంగారావు, పోలిశెట్టి మస్తాన్, బందా వెంకటయ్య, నీలం ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారిని ఘనంగా సంఘ రాష్ట్ర ప్రముఖులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘ పల్నాడు జిల్లా అధ్యక్షులు సూపూరి బాలయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు పల్లా కోటేశ్వరరావు, ప్రకాశం, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, గోదావరి జిల్లాలు, ఎన్టీఆర్ జిల్లా, విజయ నగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం తదితర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా జిల్లాల అధ్యక్షులు, సంఘ ప్రముఖులు, కుల సంఘ బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జనవరి 23 (ప్రజా పాలన ప్రతినిధి)''ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి''అని తెలుగుదేశం సైన్యం నినదించింది. ఇక్కుర్తి గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఇక్కుర్తి గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఇక్కుర్తి గ్రామ టీడీపీ ఆహ్వానం మేరకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు, టీడీపీ రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. పసుపు పూలతో స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని డా.చదలవాడ పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో విధ్వంసం విద్వేషాలతో రాష్ట్రం సర్వనాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలని ఆకాంక్షించారు. వందలాది మందితో నిర్వహించిన ప్రదర్శనతో ప్రభుత్వ అరాచక తీరు పై ప్రజల్ని చైతన్యవంతం చేశారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పై ప్రజలే తిరుగుబాటు చేసే సమయం ఆసన్నమైందన్నారు. అధిక సంఖ్యలతో నిర్వహించిన ర్యాలీ వైసీపీ ప్రభుత్వం తీరుని ఎండగట్టింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూదోట సునీల్, బండరుపల్లి విశేశ్వరావు, కడియాల రవేష్, కొల్లి వెంకటేశ్వర్లు, బొడ్డపాటి పెరయ్య, కూరపాటి శ్రీనివాస్ రావు, కనుమూరి రమేష్, కూరపాటి చిన్న శ్రీనివాస్ రావు, ముద్దు తిరుపతయ్య, భువనగిరి గురవయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పలు సేవాకార్యక్రమాలు చేస్తున్న కోరాడ నవీన్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 23 :తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన సందర్భంగా మాజీమంత్రి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు భీమునిపట్నం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కోరాడ నాగభూషణరావు గారి ఆర్థిక సాయంతో తగరపువలస కు చెందిన ఓ వికలాంగురాలికి రూ. 20 వేల విలువైన అధునాతన వీల్ చైర్ ను వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ గారు సోమవారం అందించడం జరిగింది. జీవీఎంసీ రెండో వార్డు తగరవువలస ఆదర్శనగర్ చెరుకూరు నానాజీ , సత్య దంపతుల కుమార్తె రమణమ్మ (32) పోలియో కారణంగా కాళ్ళు చచ్చుబడిపోయి నడలేని పరిస్థితి లో ఎక్కడికి వెళ్ళలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీ కోరాడ నాగభూషణరావు గారు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ గారు మానవ దృక్పథంతో ఇరవై వేలు రూపాయల విలువైన అధునాతన వీల్ చైర్ ని తగరపువలస పట్టణ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం లో సోమవారం అందించారు. అలాగే రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

## వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని వెనిగండ్ల రాము గారి కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ఉండాలని ప్రజా జీవితంలో విజయవంతంగా ముందుకు వెళ్తారని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లోకేష్ పుట్టినరోజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం వెనిగండ్ల రాము అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్య ఉన్న నేపథ్యంలో ప్రజల సమస్యలు తీర్చేందుకుగాను నూతన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా నారా లోకేష్ చేపట్టే యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలి అంటూ ప్రజలకు కష్టాలు తెలుసుకునేందుకు ఆయన పాదయాత్ర చేస్తున్నారని టీడీపీ నాయకులు వెనుగండ్ల రాము ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు...

## సుభాష్ చంద్రబోస్‌ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి: తహసిల్దార్ ప్రభాకరరావు

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు







చీరాల, జనవరి 23, ప్రజాపాలన : నేటి యువతరానికి సుభాష్ చంద్రబోస్ ధైర్యం స్ఫూర్తి అని, బ్రిటిషర్ల కంబంధ హస్తాల నుంచి, భరత మాతకు విముక్తి కలగాలంటే, అహింస ఒక్కటే సరిపోదని, సాయుధ పోరాటం కూడా అవసరమని, బలంగా నమ్మిన అతివాదుల్లో నేతాజీ తొలి వ్యక్తి అని, చీరాల తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. సోమవారం బోస్ 126 వ జయంతి సందర్భంగా, సెంటర్లోని బోస్ విగ్రహానికి, తహసీల్దార్ ప్రభాకరరావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీజీ మొదలైన నాయకులందరూ, అహింసావాదం తోనే, స్వరాజ్యం సిద్ధిస్తుందని, నమ్మి పోరాటం సాగిస్తుంటే, సాయుధ పోరాటం ద్వారా, ఆంగ్లే యులను దేశం నుంచి, తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైనా, గాంధీజీతో సిద్ధాంతపరంగా విభేదించినా, ఆయన దేశభక్తిని, చిత్త శుద్ధిని ఎవరూ శంకించ లేరని అన్నారు. గాంధీజీ ఆచరించిన అహింసావాదం మాత్రమే, స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోస్ బలంగా నమ్మారని, ఈ అభిప్రాయాలతోనే, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా, స్థాపించారని గుర్తు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సమితి ప్రతినిధులు, వ్యాస రచన పోటీల్లో, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చుండూరి కృష్ణ మూర్తి, పవని భానుచంద్రమూర్తి, అన్నంరాజు సుబ్బారావు, మంకెన మణిబాబు, నరేష్ , సత్యనారాయణ, భాగి కృష్ణ మూర్తి, హరిహర రావు తదితరులు పాల్గొన్నారు. – పేరాల ఆంధ్రరత్న మునిసిపల్ హైస్కూల్ లో, ప్రధానోపాధ్యా యులు బి. సాల్మన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, బోస్ చిత్ర పటానికి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల మధ్య "మట్టి " చిచ్చు.... జిల్లా దళిత సంఘర్షణ సమితి అధ్యక్షుడు ఎస్ మల్లి..



కావలి జనవరి 23 (ప్రజాపాలన)..దళితుల మధ్య చిచ్చు పెడుతున్న వైనం దళితుల భూమిలో దళితులను ఉపయోగించి మట్టి తవ్వకాలు అల్లూరు మండల వైసీపీ నాయకులు దండ కృష్ణా రెడ్డి చేయిస్తున్నారని ఆర్డిఓ శీనా నాయక్ కు వినతిపత్రాన్ని జిల్లా దళిత సంఘర్షణ సమితి అధ్యక్షుడు ఎస్ మల్లి అందచేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో ఇలా మట్టిని తవ్వకాలు జరుపుతున్నపుడు గ్రామ ప్రజలు అడ్డుకొని స్థానిక ఎమ్ ఆర్ ఓ కు లేదా ఆర్డీఓ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నియోజకవర్గ లోని అల్లూరు మండలం సింగపేట గ్రామానికి చెందిన గుర్రం నరసింహారావు అనే రైతు భూమిలో మట్టి తవ్వకాలు అదే గ్రామానికి చెందిన పోతురాజు శ్యాంమ్యాలు , కుండా బాబు, బచ్చు గోపి, లు జెసిపి , ట్రాక్టర్ల తో దళితులకు చెందిన భూములు లో మట్టి తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. మా పొలంలో ఎందుకు తవ్వకాలు జరుపుతున్నారు అని భూమి యజమాని అడగా నీకు దిక్కు ఉన్నా చోట చెప్పుకో అని నరసింహారావు ని బెదిరింపులుకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలు నుండి జరుగుతున్నా మండల ఆర్ ఐ వీఆర్వో, సర్వేయర్, లకు పిర్యాదు చేసినా వారు పట్టి పట్టనట్లు వ్యవహరించడం పనితీరు ఎలా ఉందో అర్థం కాని పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. నరసింహారావు కు న్యాయం జరగకపోతే దీనిపై సంబంధింత పై అధికారులు కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా వారి పై చర్యలు తీసుకొని బాధితుడు కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లండన్ లో అంబరాన్నంటిన గోదావరోళ్ల సంక్రాంతి సంబరాలు



చీరాల, జనవరి 23, ప్రజాపాలన : మాది యునైటెడ్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ గోదావరి అని ముద్దుగా చెప్పుకునే యు.కే. గోదారోళ్ళు, తమ నాలు గవ సంక్రాంతి సంబరాలు, అంబరాన్ని అంటే లా ఘనంగా చేసుకున్నారు. పదిహేను వందల మందికి పైగా అతిథులతో, సంక్రాంతి వేడుకలు ఘనంగా సాగాయి. ఆంధ్ర లో గోదావరి జిల్లాలలో జరిగే, సంక్రాంతి పండుగను తలపించేలా, చిన్న పిల్లలకు భోగి పళ్ళతో మొదలుకొని, గొబ్బిళ్ళు పాటలతో, స్వయంగా తామే వండి వడ్డించిన అరిటాకులో, విందు భోజ నం, తెలుగు సంస్కృతిని, గోదావరి వెటకారాన్ని, యాసని గుర్తు చేస్తూ, ఆట పాటలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆద్యంతం ఆసక్తి కరంగా నిర్వహించారు. స్టార్ హీరోల సినిమా రిలీజ్ మొదటి ఆట బుకింగ్స్ ని తలపించేలా, ఈ సంక్రాంతి వేడుకలు బుకింగ్స్ జరగడం విశేషం.

## కోడూరులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కోడూరులోని ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు కేక్ కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ బండే శ్రీ నివాస రావు,, టిడిపి సీనియర్ నాయకులు ,జరుగు వెంకటేశ్వరరావు,బడే వీరబాబు,బోడ్డువెంకన్న , బడే గాంధీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

## ఎస్సీ ఎస్టీ కేసులను త్వరితగతిన ఎఫ్ఐఆర్ చేయండి..: గోగులమూడి రాజు



పెనమలూరు, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం తోట్లవల్లూరు మండలం సబ్ ఇన్స్పెక్టర్ జి.రమేష్ ను పివి రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు. సంఘం ప్రతినిధి వర్రె చిట్టిబాబు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .అందులో భాగంగా మండలంలో ఎస్సీ ఎస్టీ కేసులు విషయంలో వెంటనే ఎఫ్ఐఆర్ చేసి నిందితులను అరెస్టు చూపాలని బాధితులకు పోలీసుశాఖ పై నమ్మకం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి: ఎస్పీ విజయరావు



కావలి జనవరి 23 (ప్రజాపాలన).. యువత చదువు తో పాటు అన్ని రంగంలో రాణించాలని క్రీడాకారులుగా రాణించాలని యువతకు గ్రామ గ్రామాల్లో ఉన్నా ప్రతి విద్యార్థులు విద్యార్థిని లు క్రీడా రంగంలో నైపుణ్యం , ప్రతిభ కనబరచాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ బాలుర గ్రౌండ్ లో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ చంద్రశేఖర్ రెడ్డి, ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి , జిల్లా ఎస్పీ విజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్నన్న క్రికెట్ మ్యాచ్ లు 90 టీం లు 30 రోజులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ రోజు ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ విజయరావు రావడం చాలా సంతోషంగా ఉందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత క్రీడాకారులు గా తయారు చేయాలని ఆలోచన తో ప్రతి సంవత్సరం జగన్నాన్న క్రికెట్ పోటీలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. జడ్పీ బాలురతో త్వరలో వారికి ఆటలు పోటీలు ఉంటాయని పిలుపునిచ్చారు. ఫైనల్ లో గెలిచిన వారికి లక్ష రూపాయలు బహుమతులు ఎస్పీ చేతులు మీదగా అందచేశారు. క్రీడా లో పాల్గొన్న ప్రతి ఆటగాళ్లు కు బహుమతులు అందచేశారు. 30 రోజులు మాకు సంహరించిన యువతకు అంపైర్ చేసినా మాస్టర్స్ కు నాయకులుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత, పిల్లలు, బాలికలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కే.పి.రెడ్డియ్య కి నివాళులు అర్పించినమాజీ జెడ్పిటి సి చల్లాదుర్గ వైకుంఠ రావు



చిల్లకల్లు జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి:పెనమలూ రు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి తండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు కొలుసు పెద్ద రెడ్డియ్య ఇటీవల మరణించారు. దీని నిమిత్తమైమాజీ మాజీ జెడ్పిటిసి చల్లా దుర్గా వైకుంఠరావు యాదవ్ నాయకులు పచ్చి పాల నాగేశ్వరరావు మీసాల రాజు సోమవారం సెంట ర్లో రెడ్డి య్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారుఈ కార్యక్రమంలోసచివాలయం క న్వీనర్లు దొంగల జానకిరా మయ్యవైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఆనంగి శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ సర్పంచ్, గుడారు పేరయ్య తుమాటి కృష్ణలుకె రామకృష్ణ వడ్డపూడి కృష్ణదర్శ మురళి కో లేటి వెంకట నరసయ్యఎస్టీ ఎస్టీ బీసీ మైనార్టీ సోద రు లు తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారు: మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని



మచిలీపట్నం కలెక్టరేట్. జనవరి 23 ప్రజాపాలన :అర్హులైన పేదలందరి సొంతింటి కలను గొప్ప లక్ష్యం నిబద్ధతతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నెరవేరుస్తున్నారని మాజీ మంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళ ' నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు' కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీలో 2,5,6 డివిజన్లకు సంబంధించి లబ్ధిదారులతో నూతనంగా నిర్మిస్తున్న -ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పేర్నినాని సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇంట్లో నానా అగచాట్లు పడిన వారికి మాత్రమే స్థలం విలువ బాగా తెలుస్తుందని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా కాలం చేస్తే, వారి భౌతికకాయాన్ని అద్దె ఇంట్లోకి అనుమతించని దౌర్భాగ్యం ఉందన్నారు. గృహ యజమాని కట్టడలను అద్దె కొన్నవారు పడిన మానసిక వేదన మాటల్లో వర్ణించలేనిదని అది అనుభవించిన వారికి మాత్రవే అర్థమవుతుందన్నారు. వారి కనులకు సెంటు స్థలం ఎంతో గొప్పగా కనబడుతుందన్నారు. మచిలీపట్నం నియోజవర్గంలో పేదలందరికీ ప్రభుత్వం ఇళ్లు మెగా గ్రౌండింగ్ డ్రైవ్‌ను చేపట్టిందన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో కరగ్రహారంలో ఏ సెక్టార్ లో మొత్తం 757 ప్లాట్లలో సోమవారం 2,5,6 డివిజన్ల సచివాలయ పరిధిలో 105 మంది లబ్ధిదారులకు సంబంధించి ఇండ్లకు సామూహిక శంకుస్థాపనలు ఎంతో ఘనంగా జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సామూహిక శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, మచిలీపట్నం ఆర్డీవో ఐ కిషోర్, డిఆర్డిఏ పిడి, మెప్మా ఇన్చార్జి పిడి పిఎస్ఆర్ ప్రసాద్, తహశీల్దార్ సునీల్ బాబు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్ చంద్రయ్య, 2 వ డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ్ చందర్,5 వ డివిజన్ కార్పొరేటర్ వేముల గాంధీ, 6 వ డివిజన్ కార్పొరేటర్ పర్ణం సతీష్, పలువురు అధికారులు,50 డివిజన్లకు సంబంధించిన కార్పొరేటర్లు కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## స్పందన అర్జీలు పరిష్కరించాలి: డిఆర్వో



మచిలీపట్నం కలెక్టరేట్. జనవరి 23 ప్రజాపాలన : స్పందన అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిఎం. వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.సోమవారం స్పందన సమావేశ మందిరంలో ఆయన ముడా వీసీ శివ నారాయణ రెడ్డితోకలసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 89స్పందన అర్జీలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం డిఆర్వో మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమర్పించిన అర్జీదారులకు నిర్ణీత సమయానికి నాణ్యమైన పరిష్కారం అందించే విధంగా ఆయా శాఖలఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అర్జీ వివరాలు :గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల పట్టా వర్షానికి తడిచి పాడైపోయిందని, తమకుదీనికి సంబంధించిన మరొక కాపీని ఇప్పించాలని కోరుతూ మచిలీపట్నం, బచ్చుపేటకు చెందిన చిలుకూరి రాధాకృష్ణ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాస్



అయినవిల్లి జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి. :పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలంలో ఉన్న నల్లచెరువు, నేదునూరు, చింతనలంక, సిరిపల్లి, వీరవల్లిపాలెం, శానపల్లిలంక, ఎస్. మూలపొలం, కొండుకుదురు గ్రామాల్లో జెడ్ పి హెచ్ స్కూళ్లలో చదువుతున్న 10 వ తరగతి చదువుచున్న విద్యార్థులకు కు 2022-2023 విద్య సంవత్సరం గాను సోమవారంజగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్స్ ను అయినవిల్లి మండలం జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు విద్యార్థులకు పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి చింతా అనురాధ పాల్గొని స్టడీ మెటీరియల్ అందించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాశి సత్యనారాయణ, పంబల కుమారి గోపి, కొనే సుబ్బలక్ష్మి చంద్రశేఖర్, శీలం వెంకటేశ్వరరావు, బొక్కా కామేశ్వరరావు, ఎంపీటీసీలు,యడ్ల పండు, రావూరి బుజ్జి, గుత్తుల శ్రీరామూర్తి, మాజీ ప్రజాప్రతినిధులు, వాసంశెట్టి తాతజీ, కడలి భూపతి, కనుమూరి అబ్బయరాజు, చిరుకూరి సాయి రాజు, నంబూరి రామచంద్రరాజు, కామన కృష్ణమూర్తి, మిండగుదటి చిన్ని, గుత్తుల నాగబాబు, పెట్టా జగన్, వార లక్ష్మీనారాయణరాం, కమిడి వెంకటేశ్వరరావు, బీర అన్నవరం, మండల ఎంపీడీఓ,ఎంఈఓ స్కూల్ చైర్మన్లు, వివిధ కమిటీ డైరెక్టర్లు, గ్రామశాఖ కన్వీనర్లు, వైస్సార్సీపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వేగేశ్న నరేంద్ర వర్మ





బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 23: జాతీయ ప్రధాన కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి సారధి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల నందు జరిగిన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.తదనంతరం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ తెలుగుదేశం ప్రభుత్వం లో మంత్రిగా అనేక పరిశ్రమలు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధి కి ,కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ గా కార్యకర్తలకు అండగా నిలబడిన నాయకుడు శ్రీ నారా లోకేష్ నారా లోకేష్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకొంటున్నాను. వైసీపీ ప్రభుత్వం లో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అండగా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకొంటున్నాను.400 రోజులు, 4000 కిలోమీటర్లు లోకేష్ చేపట్టిన పాదయాత్ర నిరాటంకంగా జరగాలని ప్రతి కార్యకర్త వారి ఆశీస్సులు అందించాలి. ఈ అరాచక ప్రభుత్వం యువగళం అడ్డుకోవడానికి పోలీస్ వ్యవస్థ అడ్డుపెట్టుకుని అనేక ఆటంకాలు సృష్టిస్తుంది. మీరెన్ని అడ్డంకులు సృష్టించిన పాదయాత్ర ఆగదు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: బాపట్ల జిల్లా పోలీసులకు ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 23. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీవకుల్ జిందాల్ ఐపీఎస్ .స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేకుర్చాలి.బాపట్ల జిల్లా ఎస్పీ నిర్వహించిన స్పందనకు 41 పిర్యాదులు వచ్చాయని.జిల్లా ఎస్పీ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో 41 మంది ఫిర్యాదిదారులు తమ తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలును అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు.స్పందన కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులుపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగ, ఫిర్యాది దారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించవలసిందిగా, తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ స్పందన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ పి.మహేష్ , స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ కర్త గోదా జాన్ పాల్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన నాటా చే గుర్తింపు పొందిన హెచ్ ఎస్ సి యూనివర్సిటీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) రాజమండ్రీ లోని నూతన జెరుషాలేము దేవాలయం నందు నాటా వారిచే గుర్తింపు పొందిన హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ వారి అద్వర్యంలో సామాజిక ఉద్యమకర్త గోదా జాన్ పాల్ కి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. సోమవారం రాజమండ్రిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమాజంలో ప్రతి వారు బాగుంటే మేము బాగుంటాము అంటూ పేద వాడి సమస్య పక్షాన పని చేస్తున్న సామాజిక కార్యకర్తలకు గౌరవ డాక్టరేట్ లను ప్రదానం చేయటం జరిగింది. పల్నాడు జిల్లా నరసరావుపేట కి చెందిన గోదా జాన్ పాల్ మాట్లాడుతూ గత 15 సంవత్సారాలు పై బడి దళిత సమస్యల తో పాటు ప్రతి పేద వాడి సమస్యలను పరిష్కారం చేస్తూ అంబేడ్కర్ కోరుకున్న ఈ సమాజంలో కులం పోవాలంటే కులాంతర వివాహాలను ప్రోత్సాహిస్తే కులం పోతుందని ఆయన చెప్పిన వాటిని అమలు చేస్తూ నేటికీ 100 కి పైగా కులాంతర వివాహాలు చేశామని తెలిపారు., ఈ దేశ మహానుభావుల పుట్టిన రోజులు మరియు వర్ధంతి ల రోజున హాస్టల్స్ లో పిల్లలకు పండ్లు పంపిణీ తో పాటు ప్రతిరోజు వారి బాగోగుల నిమిత్తమై వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లటం ఆ సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి క్రిస్మస్ పర్వ దినాలలో పేద వృద్ధ వితంతు మహిళలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగేది, ప్రదానం గా ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూసినప్పుడు దళిత గిరిజన వర్గాలను ఏకం చేస్తూ జరిగిన ఉద్యమం లో ప్రధాన పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. సమాజం లో సమ సమానత్వం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి గా నన్ను గౌరవించి లిఈ రోజు హెచ్ హెచ్ సి యూనివర్సిటీ అధ్యక్షులు బిషప్ డాక్టర్ ఆనంద్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయటంలి నాలో మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ రోజు డాక్టరేట్ తీసుకున్న నాకు ఇన్ని సంవత్సరాలు నన్ను ఆదరించిన నా ప్రజలకు మీడియా ప్రతనిధులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక 35వ డివిజన్ నందు తెలుగు యువత ఉపాధ్యక్షులు సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు, లోకేష్ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ చేసిన అనంతరం, నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. వేడుకలకు ముఖ్య అతిధులుగా టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, పశ్చిమ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సుకాసి సరిత, పశ్చిమగోదావరి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్, పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, షేక్ హబీబ్, ఐటీడీపీ అద్దేపల్లి శివ, చిన్న దుర్గ, అంకయ్య, టీం టిడిపి పశ్చిమ నియోజకవర్గం కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అగ్రవర్ణ పేదలకు అండగా జగనన్న ప్రభుత్వం: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలోనే సంక్షేమ కార్యక్రమాలను శాచ్యురేషన్ విధానంలో గడప గడపకు చేరవేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. సోమవారం 32 వ డివిజన్ 228 వ వార్డు సచివాలయ పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి గుండె సుందర్ పాల్, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. బుడమేరు కట్టరోడ్డు, పలగాని ప్రభాకర్ వీధులలో విస్తృతంగా పర్యటించి 186 ఇళ్లను సందర్శించారు. ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధి, వారి వ్యక్తిగత జీవితాల్లో ఆర్థికంగా, సామాజికంగా కలిగిన మార్పును అడిగి తెలుసుకున్నారు. నవరత్నాల కార్యక్రమాలతో 85 శాతం మంది ప్రజలు ఆనందంగా ఉన్నామని తెలియజేయడం జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శమని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఆరా తీశారు. బుడమేరు కట్ట రోడ్డులో ప్రధాన కాలువ పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈ రామకృష్ణ, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, లింగాల శ్రీనివాస్ రావు, శ్యామ్, శ్రీనివాసమూర్తి, గణేష్, రంగా, త్రివేణిరెడ్డి, బెజ్జం రవి, భోగాది మురళి, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజల మనసెరిగి పాలన చేస్తున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించండి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు విష్ణు



దేశంలోనే ప్రజల మనసెరిగి పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 24 వ డివిజన్ ఆర్.సి.ఎం.చర్చి రోడ్డులో రూ. 20 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్ తో కలిసి సోమవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. చంద్రబాబు హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి అటకెక్కి, ప్రగతి పక్కదారి పట్టిందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు విమర్శించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే మరలా పాలన గాడిన పడిందని తెలిపారు. నిధులను సక్రమంగా వినియోగించి ప్రజలకు అన్నీ రకాల మౌలిక సదుపాయాలను కలిస్తున్నట్లు వెల్లడించారు. చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక డివిజన్లో రూ. 12 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. కార్యక్రమంలో డీఈ గురునాథం, నాయకులు కొమ్ము చంటి, మరియరాణి, నైనావతి, బొంగరాల భాస్కర్ రావు, కాజా శంకర్, మోహన్ రావు, మనోహర్, మోజస్, వీఎంసీ సిబ్బంది, స్థానికులు, పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 24, జనవరి 2023

## చేగువేరా పోరాట బాటలో క్యూబాకు సంఘీభావం

యువతరానికి స్ఫూర్తి ప్రదాత చే గువేరా పేరు వినని వారుండరు. ఆయన జీవితం, కృషి తెలియకపోయినా, రచనలు చదవకపోయినా ఆ పేరు వింటేనే స్ఫూర్తి పొందే వారి సంఖ్య మన దేశంలోను, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లోనూ ఎక్కువగానే ఉంది. ఫైడల్ క్యాస్ట్రోతో కలిసి క్యూబా విప్లవానికి నేతృత్వం వహించిన ధీశాలి చే. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, గెరిల్లా వ్యూహకర్త. 1959 జనవరి 1న బటిస్టా నిరంకుశత్వ కోరల నుండి విముక్తి అయిన క్యూబాకు ఆయన తొలి ఆర్థిక మంత్రి. మంత్రి హోదాలో భారతదేశాన్ని కూడా ఆయన సందర్శించాడు. క్యూబా విప్లవంతో సంతృప్తి చెందకుండా అమెరికా సామ్రాజ్యవాద అమానుష దోపిడీ నుండి మొత్తం లాటిన్ అమెరికాను విముక్తి చేయాలని సంకల్పించాడు. అంతకు ముందు 19వ శతాబ్దంలో స్పానిష్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జోష్ మార్టి స్ఫూర్తితో పదవిని త్యజించి లాటిన్ అమెరికా విముక్తికై పోరు బాట పట్టాడు. గెరిల్లా పోరాటం సాగిస్తున్న సమయంలో సిఐఏ కుట్రకు బలై 1976 అక్టోబరు 9న బొలీవియాలో అమరుడయ్యాడు. నాటి నుండి నేటి వరకు లాటిన్ అమెరికా గడ్డ మీద ఆయన పేరు మారుమోగుతూనే ఉంది. 1928 జూన్ 14వ తేదీన అర్జెంటీనాలో జన్మించిన చే గువేరా మెడికల్ విద్యార్థిగా అనేక ఉద్యమాలు నిర్వహించాడు. లాటిన్ అమెరికా ప్రజల జీవితాలను అధ్యయనం చేయడానికి 1952లో అత్యంత ప్రాచుర్యం పొందిన మోటార్ సైకిల్ యాత్రను సాగించాడు. ఆయన రాసిన మోటార్ సైకిల్ డైరీలు ఇప్పటికీ అధ్యయనానికి మార్గదర్శిగా ఉంటాయి. చే గువేరా వారసురాలిగా ఆయన కుమార్తె అలైదా గువేరా, మనవరాలు ఎస్తేఫానియా గువేరా రేపు మొదటిసారి విజయవాడ నగరాన్ని సందర్శించనున్నారు. ఇప్పటికే విజయవాడ ప్రముఖులతో ఆహ్వాన సంఘం ఏర్పడి వారిద్దరికీ ఘన స్వాగతం పలికేందుకు సన్నద్ధమవుతున్నది. ఆమె భారత పర్యటన సందర్భంగా కేరళలో గౌరియమ్మ తొలి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సహజంగానే ఉంటుంది.

డాఎం అలైదా గువేరా కేవలం చే కుటుంబ వారసురాలు మాత్రమే కాదు. ఆయన ఆశయాలను కూడా పుణికి పుచ్చుకున్న రాజకీయ వారసురాలు కూడా. మానవ హక్కుల ఉద్యమంలో ప్రముఖ నాయకురాలు. వికీపీడియాలో వచ్చిన వివరాలను బట్టి 1960 నవంబర్ 24న చే గువేరా, అలైదా మార్చ్ దంపతులకు జన్మించిన పెద్ద కుమార్తె. ఆమె ప్రముఖ చిన్నపిల్లల వైద్యురాలు. హవానాలో ప్రఖ్యాతి గాంచిన విలియం సోలర్ పిల్లల ఆసుపత్రిలో వైద్యురాలిగా పని చేస్తున్నారు. క్యూబా లోనే కాకుండా అంగోలా, ఈక్వెడార్, నికరాగువా తదితర దేశాల్లో కూడా ఆమె వైద్య సేవలందించారు. వైద్య రంగంపై ఆమెకున్న అంకిత భావం, సాధికారత మైఖేల్ మూర్ (హాలీవుడ్ దర్శకుడు) నిర్మించిన "సికో" డాక్యుమెంటరీ చిత్రంలో ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూ చూస్తే అర్థమవుతుంది. ఆరోగ్య సంరక్షణపై ఆమెకు సమగ్ర అవగాహన ఉంది. వైద్య రంగంలోనే కాకుండా మానవ హక్కులు, వర్ధమాన దేశాల రుణ విముక్తి తదితర అంశాలపై ఆమె అధ్యయనం చేశారు. గతంలో భారత దేశాన్ని పలు సందర్భాల్లో సందర్శించి ఉపన్యసించారు. అనేక దేశాల్లో క్యూబా సంఘీభావ సభల్లో పాల్గొన్నారు. మరలా 24 సంవత్సరాల తర్వాత ఇప్పుడు భారతదేశానికి వస్తున్నారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. వారిలో ఒకరైన ఎస్తేఫానియా (అర్థశాస్త్రంలో అధ్యాపకురాలు) ఆమెతో విజయవాడకు వస్తున్నారు. అలైదా నాలుగున్నర సంవత్సరాల వయసులో చే గువేరా క్యూబాను వదిలి లాటిన్ అమెరికా విముక్తికై కాంగోకు బయలుదేరి వెళ్ళాడు. ఆయన చనిపోయే నాటికి అలైదాకు 7 సంవత్సరాల వయసు. ఈ రెండున్నరేళ్ళలో మధ్యలో ఒకసారి రహస్యంగా వచ్చి కలుసుకున్నాడు. పోరాటంలో నిండా మునిగి ఉంటూనే తండ్రిగా చే గువేరా తన బిడ్డల్ని ఉత్తరాల ద్వారా ప్రభావితం చేయడానికి ప్రయత్నించాడు. చిన్న పిల్లల కథలు, డ్రాయింగ్స్ ద్వారా అభ్యుదయ భావాలను వ్యక్తీకరించేవాడు. అమలు జరపని వాగ్దానాలు చేయవద్దని అలైదా తమ్ముడు కేమిలోకు రాసిన ఉత్తరాల్లో చెప్పాడు. చే గువేరా రచనల ద్వారా ఉత్తేజితురాలైన అలైదా తన జీవితాన్ని కూడా అందుకు అనుగుణంగా మలుచుకున్నారు. ఆ స్ఫూర్తితోనే అంగోలా మెడికల్ మిషన్‌లో భాగస్వామి అయ్యారు. 2004లో వెనిజులాలో మిలటరీ తిరుగుబాటును ఎదుర్కొని తిరిగి అధ్యక్ష పీఠం ఎక్కిన హ్యూగో చావెజ్‌తో ఆమె ఇంటర్వ్యూ చాలా ప్రసిద్ధి చెందింది. ఆమె రాసిన పుస్తకం "చావెజ్, వెనిజులా, నూతన లాటిన్ అమెరికా"ను ఆ తరువాత డాక్యుమెంటరీగా కూడా మలిచారు. క్యూబాలో వికలాంగులు, అనాథ పిల్లల కోసం రెండు ఆశ్రమాలను 2009 నుండి నడుపుతున్నారు. ఆమె రాక సందర్భంగా మన రాష్ట్ర ప్రజలు మరోసారి క్యూబా గురించి, ఆ దేశంపై అమెరికా పెత్తందారీతనంతో విధించిన కఠోర ఆంక్షల రాక్షసత్వాన్ని గురించి తెలుసుకోవడానికి అవకాశం వచ్చింది. చెరకు ప్రధాన పంటగా ఉండే క్యూబా 1959కి ముందు బటిస్టా నిరంకుశత్వ పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. తమ కళ్ళెదుటే సహజ సంపదలన్నింటినీ అమెరికా బడా కంపెనీలు దోచుకుపోతుండేవి. దీనికి అమెరికా ప్రభుత్వం గట్టి దన్నుగా ఉండేది. ఈ నిలువు దోపిడీని చూస్తూ ఊరుకోలేని ప్రజలు అనేక తిరుగుబాట్లు చేశారు. అనేక సార్లు విఫలమయ్యారు. ప్రజలు దారుణంగా అణచివేయబడ్డారు. వేల మంది ప్రాణాలర్పించారు. శవాల్ని సముద్రంలోకి అమానుషంగా తోసేసేవారు. 1950లలో ఈ పోరాటాలు తిరిగి పుంజుకుని సంఘటితమయ్యాయి. 1953లో క్యాస్ట్రో, రావుల్ క్యాస్ట్రో సహా 70 మంది మద్దతుదారులతో బటిస్టా ప్రభుత్వాన్ని కూల్చేందుకు సాయుధ తిరుగుబాటు చేశారు. తర్వాత పట్టుబడి జైలు పాలయ్యారు. రెండు గంటలపాటు కోర్టులో చేసిన వాదన 'హిస్టరీ విల్ అబ్సాల్వ్ మి' చారిత్రక పత్రంగా మారింది. 1955లో విడుదలయ్యాక 1956లో మరలా చే తో కలిసి 80 మందితో గ్రాన్మా నుండి పోరాటం ఆరంభించారు. మెక్సికో నుండి ఓడల ద్వారా రహస్యంగా వీరు క్యూబాకు చేరుకున్నారు. ఇది విఫలమైన తరువాత జైలు నుండి విడుదలై 1958లో ప్రజలను కూడగట్టి సాయుధ పోరాటాన్ని ప్రారంభించారు. 1959 జనవరి 1న బటిస్టా కుటుంబంతో సహా పారిపోయాడు. క్యూబా క్యాస్ట్రో నాయకత్వంలోని విప్లవ సంస్థ ఆధీనంలోకి వచ్చింది. తర్వాత అది కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలోకి వచ్చింది. 1962 నుండి క్యూబాపై అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించి శిక్షిస్తున్నది. క్యాస్ట్రో నాయకత్వంలో క్యూబాలో అధికారంలోకి వచ్చిన విప్లవ ప్రభుత్వం అమెరికన్ కంపెనీలన్నింటినీ జాతీయం చేసింది. ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచింది. భూములపై రైతులకు, ఫ్యాక్టరీలపై కార్మికులకు అధికారం ఇచ్చింది. భూస్వాములు, పెట్టుబడిదారులు దేశం విడిచి అమెరికా లోని ఫ్లోరిడాలో పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అమెరికా ప్రభుత్వం పోటీ ప్రభుత్వాన్ని గుర్తించి అన్ని విధాలా తోడ్పాటునందించింది. క్యూబా సోషలిస్టు ప్రభుత్వాన్ని కూల్చేందుకు క్యాస్ట్రోను హతమార్చేందుకు లెక్కలేనన్ని సార్లు కుట్ర చేసింది. ప్రజల భాగస్వామ్యం, సహకారంతో దీన్ని జయప్రదంగా ఎదుర్కొన్నారు. అంతర్జాతీయంగా వర్ధమాన దేశాలను కూడగట్టి అలీనోద్యమాన్ని పటిష్టపరిచారు. నాడు ఇందిరాగాంధీతో కలిసి క్యాస్ట్రో అలీనోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. 1991లో సోవియట్ యూనియన్ కూలిపోయాక క్యూబా తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురైంది.

# ప్రజల హక్కులను ప్రభుత్వం గౌరవించాలి




జీవో నెం 1 కేవలం విధానం మాత్రమేనని, సెక్షన్ 30 పోలీస్ చట్టం-1861 వినియోగంపై విధానపరమైన సూచనలు అధికారులకు ఇచ్చామని, రహదారులు-వీధుల్లో సభల కోసం అనుమతి కోరుతూ తమ దగ్గరకు దరఖాస్తులు వచ్చినప్పుడు అధికారులు వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో సూచిస్తూ మార్గదర్శకాలు ఇచ్చామని, సభలను నిషేధించలేదని ప్రభుత్వం చెబుతున్నది.

ప్రభుత్వ విధానం / మార్గదర్శకత్వం ఎలా ఉండాలి?

భావ ప్రకటనా స్వేచ్ఛ, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించటం, శాంతియుతంగా నిరసనలు తెలియజేయటం ప్రజాస్వామ్యం యొక్క మౌలిక లక్షణాలు. మన లాంటి దేశంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, శాంతియుతంగా ప్రదర్శనలు, నిరసనలు తెలియజేయటానికి హక్కు కలిగి ఉన్నారు. వాటిని ప్రభుత్వం గౌరవించాలి. ఇంకా చెప్పాలంటే ఆ హక్కులను వినియోగించుకోవటాన్ని ప్రోత్సహించాలి- అని రామ్‌లీలా మైదానం కేసులో సుప్రీంకోర్టు ఆదేశించింది. మరి ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం నిరుత్సాహపరుస్తూ అధికారులకు ఆదేశాలు ఇవ్వవచ్చా? పౌరహక్కుల విషయంలో రాజ్యాంగం కాని, కోర్టులు కాని వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచే వైఖరులు తీసుకోలేదు. ఎక్కువ శాతం కేసులు ప్రభుత్వాలు, పోలీసుల అధికారాలపై పరిమితులు, సహేతుక ఆంక్షల గురించి మాత్రమే చెప్పాయి. సహేతుక ఆంక్షలు ఖచ్చితంగా విధించేందుకు ప్రభుత్వానికి అధికారం వుందని చెబుతూనే అవి పౌర హక్కుల విషయంలో తక్కువ జోక్యం కలిగించేవిగా ఉండాలని సూచించాయి. సహేతుక షరతుల పేరుతో ప్రభుత్వం పౌరహక్కులను అడ్డుకునే విధంగా తమ కార్యనిర్వాహక అధికారాలను, శాసన అధికారాలు ఉపయోగించరాదని, భావ ప్రకటన స్వేచ్ఛ వినియోగించు కోవటానికి సహాయం అందించడం ప్రభుత్వం యొక్క విస్తృత ధర్మం అని అదే కేసులో సుప్రీంకోర్టు ఆదేశించింది. పౌరహక్కులపై సహేతుక షరతుల పేరుతో వాటిని అడ్డుకునే విధంగా చర్యలు కాని ఉత్తర్వులు కాని జారీ చేయరాదని ఆదేశించింది. రాజ్యాంగం స్పష్టంగా ప్రాథమిక హక్కులలో చేర్చి మరీ సమావేశాలు నిర్వహించుకోవచ్చని చెప్పిన నేపథ్యాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.

సెక్షన్ 30 చెబుతున్నది ఏమిటి? ఏ ప్రదేశాలకు వర్తిస్తుంది? దరఖాస్తును పోలీసులు తిరస్కరించవచ్చా? దరఖాస్తు పెట్టుకోమని పోలీసులు ఎప్పుడు కోరాలి? సెక్షన్ 30 ఎంత కాలం విధించాలి? సామూహిక నిషేధం ఈ సెక్షన్ ద్వారా విధించవచ్చా? ప్రజా అసౌకర్యం సహేతుక కారణమేనా? పోలీసులు ఈ చట్టాన్ని ఎలా అమలు చేశారు? సెక్షన్ 144 నిరంతరం విధించవచ్చా? నోటీసులు ఎలా ఇవ్వాలి? పబ్లిక్ ఆర్డర్ సోషల్ ఆర్డర్ ఒక్కటేనా? అనుమతి నిరాకరించాలంటే పోలీసులు ఏ ఆధారాలు చూపాలి? వంటి అనేకానేక ప్రశ్నలు ఇక్కడ ఉత్పన్నమౌతాయి.

సెక్షన్ 30 ఏం చెబుతుందనే విషయంలో అనేక వాదనలు వస్తున్నాయి. పోలీసులకు ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని, సభలను సమావేశాలను పూర్తిగా నియంత్రించవచ్చని, అన్ని సమావేశాలకు పోలీసుల అనుమతి తీసుకోవలసిందేనని అంటున్నారు. కాని కోర్టు తీర్పులు భిన్నంగా ఉన్నాయి. ఈ విషయంలో సుమారు వంద సంవత్సరాల క్రితమే కోర్టులు స్పష్టంగా ప్రతి సమావేశానికి సెక్షన్ 30 వర్తించదని, ఏ సమావేశం అయితే అధికారుల దృష్టిలో నియంత్రణ వీలుకాదని అనుకుంటారో అలాంటి సమావేశాలకు మాత్రమే వర్తిస్తుందని, అలాంటి సమావేశాలకు మాత్రమే నోటీసులు ఇచ్చి అనుమతి కోసం దరఖాస్తులు పెట్టుకోమని పోలీసులు కోరాలని చెప్పాయి. వాస్తవానికి సెక్షన్ 30 చదివినా మనకు అదే అర్థం అవుతుంది. అసలు లైసెన్స్ లేకుండా ఏ సమావేశం నిర్వహించకూడదని సార్వత్రిక నోటిఫికేషన్ ఇచ్చే అధికారం పోలీస్ అధికారులకు లేదని 1930లో దేబేంద్రనాద్ మండల్ కేసులో కోర్టు చెప్పింది. చాలా కొద్ది తీర్పులలో దీనికి వ్యతిరేకంగా పోలీసులకు అధికారాలున్నాయని చెప్పారు.

ఈ పోలీస్ చట్టం 1861, సెక్షన్ 30 కేవలం రహదారులు, వీధులు, మార్గాలకు మాత్రమే వర్తిస్తుందని, మిగిలిన ప్రదేశాలకు ఎటువంటి అనుమతులు కోరవలసిన అవసరం ఈ సెక్షన్ ప్రకారం లేదని పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు డివిజన్ బెంచ్ బేడి గురుచరణ్ కేసులో (1974లో) చెప్పింది.

అన్ని సమావేశాలను సామూహికంగా నిషేధిస్తూ అనగా అన్ని సమావేశాలకు ఈ సెక్షన్ ప్రకారం అనుమతి తీసుకోవాలని ఆదేశిస్తూ నోటిఫికేషన్ జారీ చేసే అధికారం పోలీసులకు లేదు. కేవలం ఏ సమావేశాలైతే శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందో అలాంటి సమావేశాలకు మాత్రమే ఈ సెక్షన్ వర్తిస్తుంది-అని పంజాబ్, హర్యానా హైకోర్టు చెప్పింది.

సెక్షన్ 30 కాల పరిమితి

ఈ సెక్షన్‌లో కాలపరిమితి లేదు. కాని సాధారణంగా రెండు నెలలు విధిస్తుంటారు. అపరిమితంగా నిరంతరం ఈ సెక్షన్‌ని విధించటం రాజ్యాంగ విరుద్ధం. దరఖాస్తును పోలీసులు తిరస్కరించవచ్చా?

అసలు సభలు, ప్రదర్శనలు అనుమతి కోరుతూ పెట్టుకున్న దరఖాస్తులను తిరస్కరించే అధికారం ఈ సెక్షన్ అధికారాలను ఇవ్వలేదని, అలాంటి అవకాశం సెక్షన్ 30(3) కల్పించలేదని కేవలం అనుమతించాలని మాత్రమే చెబుతుందని మద్రాస్ హైకోర్టు దురై శంకర్ కేసులో 2014లో అభిప్రాయపడింది.

నియంత్రణ అంటే ఏమిటి?

ప్రభుత్వాలు ప్రతి పౌరుడికి సమావేశాలు నిర్వహించుకోవటానికి ఉన్న ప్రాథమిక హక్కును గమనంలో ఉంచుకుని మాత్రమే నియంత్రణ చేయాలి. నియంత్రణ పేరుతో సమావేశాల హక్కును తొలగించరాదు. అదేవిధంగా అన్ని రహదారులలో, వీధుల్లో సమావేశాలను నిషేధించరాదు-అని 1973 లోనే సుప్రీంకోర్టు హిమత్ లాల్ కె షా కేసులో అభిప్రాయపడింది.

జీవో నెం 1 ప్రభావం

కేవలం సెక్షన్ 30 వున్నప్పుడే పోలీసులు...ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల సభలు సమావేశాలకు అనుమతి నిరాకరిస్తున్నారు. నిరంతరం సెక్షన్ 30, సెక్షన్ 144 విధిస్తూ సమావేశాలను అడ్డుకుంటున్నారు. ఇప్పుడు ఈ జీవో పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉంది. ప్రదర్శనలను మేము ఈ జీవోలో ప్రస్తావించలేదంటున్నారు. కానీ ఈ జీవో వచ్చిన మూడు రోజుల్లోనే ప్రకాశం జిల్లాలో కెవిపిఎస్ ప్రదర్శనను ఈ జీవో పేరు చెప్పి అడ్డుకున్నారు. గత అనేక అనుభవాలరీత్యా పోలీసులు ప్రజా సంఘాలను మరింతగా ఇబ్బంది పెట్టేందుకే ఈ జీవో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం నిజంగా పౌరహక్కుల పక్షాన ఉంటే ఈ జీవో ఉపసంహరించాలి.

అసలే కోతి... ఆపై కల్లు తాగితే...

పోలీస్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా రాజకీయ నాయకుల ప్రభావంతో ఉందని, దానిని విముక్తి చేయాలని అనేక నివేదికలు చెప్పన్నాయి. అలాంటి తరుణంలో పోలీసులకు ఇచ్చిన విచక్షణ ఎవరికి అనుకూలంగా ఉంటుందో ఎవరికి వ్యతిరేకంగా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. గతంలో సుప్రీంకోర్టు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం లోని సెక్షన్ 66(ఎ)ని కొట్టివేసింది. అయినప్పటికీ చాలా సంవత్సరాల పాటు ఆ సెక్షన్‌ను ఉపయోగించి పోలీసులు కేసులు పెట్టారు. దాని గురించి మరలా కోర్టులో కేసు వేయాల్సి వచ్చింది. కనుక మామూలుగా ఉన్నప్పుడే సెక్షన్ 30 నిరంతరం దుర్వినియోగం అవుతున్న పరిస్థితుల్లో... ఇలాంటి జీవో ప్రభావం పోలీసులపై ఎలా ఉంటుంది? మేం కేవలం సూచనే చేశాం. నిర్ణయం అధికారులదే అంటుంది ప్రభుత్వం. అంటే తాను ఇచ్చిన మార్గదర్శకాలు అమలు కాకూడదని ప్రభుత్వం అనుకుంటుందా? మార్గదర్శకాలు ఇచ్చి అమలు చేయనక్కర్లేదంటే అధికారులకు అర్థం అవుతుందా?

పంజాబ్ హర్యానా హైకోర్టు తీర్పును ప్రామాణికంగా తీసుకుంటే అసలు జీవో నంబర్ వన్ అనే ప్రభుత్వ ఉత్తర్వు అసంబద్ధమైనది. ఎందుకంటే కేవలం రహదారులకు సంబంధించిన సభలు సమావేశాలకు మాత్రమే పోలీసుల అనుమతి అవసరమని సెక్షన్ 30 చెబుతుంది. కనుక ఇతర ప్రాంతాలకు పోలీసుల అనుమతి అవసరం లేదు. అలాంటి తరుణంలో ఇతర ప్రాంతాలలో సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడం అర్థరహితం.

# గవర్నర్‌కు ఆ అపప్రథ రాకూడదు!

విశ్వవిద్యాలయాలకు సంబంధించినంతవరకు అధ్యాపకుల నియామకం అత్యంత కీలకం. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం పలు వర్సిటీలలో ఉన్న ఖాళీలు గుర్తించి నియామక ప్రక్రియ చేపట్టడానికి అనుమతులు కూడా ఇచ్చింది. కానీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఉత్తర్వుల మూలంగా అవి ముందుకు కదల్లేదు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబించడం మూలంగా దాదాపు నాలుగేండ్ల పాటు నియామకాలు చేపట్టలేని అస్పష్టత దేశవ్యాప్తంగా ఏర్పడింది. వర్సిటీల్లో నియామకాల కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటుచేసింది. కమిటీ సిఫారసులను పరిశీలించి క్యాబినెట్ కామన్ బోర్డును ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి జూన్‌లోనే ఉత్తర్వులు విడుదల చేసింది. అంతేకాకుండా దీనికి సంబంధించిన బిల్లును సెప్టెంబర్‌లోనే శాసనసభలో ఆమోదించి గవర్నర్‌కు పంపించింది. నాలుగు నెలలుగా వారు దాన్ని పరిశీలిస్తున్నారు. యూజీసీ ఆదేశాలు: అవరోధాల నేపథ్యంలో అధ్యాపకుల కొరత, విద్యార్థుల భవిష్యత్తును గమనించిన ప్రభుత్వం 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని 2017లో జీవో-30ని విడుదల చేసింది. పాత పద్ధతిలోనే అత్యవసరంగా నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. కానీ, అదే సమయంలో ఎక్కడో అలహాబాద్ వర్సిటీలో రిజర్వేషన్ల అమలు పద్ధతి విషయంలో సుప్రీంకోర్టులో ఒక కేసు పెండింగ్‌లో ఉన్నందున అది తేలేదాకా నియామకాలు చేపట్టవద్దని దేశంలోని అన్ని వర్సిటీలకు యూజీసీ ఒక సర్క్యులర్ పంపింది. రిజర్వేషన్లు ఇప్పుడున్న ఫ్యాకల్టీ ప్రాతిపదికన కాకుండా శాఖలవారీగా ఉండాలన్నది ఆ కేసు సారాంశం. ఇది 2014లోనే నమోదైంది. ఆ తర్వాత కొన్ని నెలలకు కోర్టు కేసు తేలేవరకు నియామకాలకు చేపట్టకూడదని కేంద్రం యూజీసీని, వర్సిటీలను ఆదేశించింది. దానితో రాష్ట్ర ఉన్నత విద్యామండలి కూడా నియామకాలకు విశ్వవిద్యాలయాలు చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేసింది. కానీ వర్సిటీలను మూసివేయలేం కాబట్టి వివాదాలు సద్దుమణిగేవరకు ఇప్పుడు కాంట్రాక్టులో ఉన్న అధ్యాపకులకు మెరుగైన వేతనాలు ఇవ్వాలని భావించి అసిస్టెంట్ ఈ ప్రొఫెసర్ కనీస వేతనంతో పాటు కొన్ని అలవెన్సులు ఇస్తూ వారినే కొనసాగిస్తూ వారిద్వారానే వర్సిటీలను నడిపిస్తూ వచ్చారు. రాష్ట్ర ఏర్పాటునాటికి 20 వేల లోపు కాంట్రాక్టు అధ్యాపకులకు ఇప్పుడు 50-70 వేల కనీస వేతనం వస్తున్నది. ఇది వారి పనికి, ప్రతిభకు సరిపోతుందని చెప్పలేం. కానీ అంతో ఇంతో వారు నిలదొక్కుకోవడానికి దోహదపడిన మాట వాస్తవం. అలహాబాద్ వర్సిటీ రిజర్వేషన్ విషయాన్ని సాకుగా చూపి నియామకాలు ఆపేసిన యూజీసీ, కేంద్రం 2019 ఎన్నికలకు ముందు ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావడంతో, ఇప్పుడు కొనసాగుతున్న విధానాన్ని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేవలం కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత, యూజీసీ ఆదేశాల మూలంగా నియామకాల విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనిమూలంగా ఐదేండ్లు ఒక్క నియామకం లేకుండానే పూర్తయ్యాయి.

ఆగిపోయిన బోర్డు: ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి కాంట్రాక్టు లెక్చరర్ల సమస్య ప్రధాన ప్రతిబంధకంగా ముందుకువచ్చింది. అలాగే వర్సిటీ వీసీల నియామకం కూడా ఆలస్యమైంది. కరోనా కారణంగా ఏడాది పాటు వర్సిటీల్లో ప్రత్యక్ష బోధన మూలకు పడిపోయింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పది వర్సిటీలకు వీసీల నియామకం ప్రభుత్వం 2021 మే నెల నాటికి పూర్తిచేసింది. కొత్త వీసీలకు వచ్చీరాగానే ఎదురైన ప్రధాన సమస్య అధ్యాపకుల కొరతే కావడంతో వెంటనే నియామకాలు చేపట్టాలని వీసీలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. అంతేకాకుండా ఆ బాధ్యత వర్సిటీల నెత్తిన పెట్టకుండా ఒక ఉమ్మడి నియామక సంస్థ ద్వారా చేపట్టాలని వీసీలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. స్వయంగా తామే చేస్తే స్వయం ప్రతిపత్తి పక్కనపెట్టి సమస్యలు వస్తాయని వారికి తెలుసు. అలాగే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక్కొక్క పోస్టుకు వందల మంది పోటీపడే అవకాశం ఉంటుంది. వీసీల మీద, అధ్యాపకులు, అధికారుల మీద ఒత్తిడి ఉంటుంది. ఈ విషయం వారికి స్పష్టంగా తెలుసు. కాబట్టే ప్రత్యామ్నాయ పద్ధతికి వీరంతా ఓటువేశారు. దానిమేరకే రాష్ట్ర ప్రభుత్వం కామన్ బోర్డును ఏర్పాటుచేసింది. వాటిలో 3,500 బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీచేయాలని గత ఏప్రిల్ 12న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. రాష్ట్రంలోని 11 వర్సిటీల పరిధిలో 1,551 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. అందులో మొదటి విడతలో 1,061 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే నాటినుంచి వాటి భర్తీ కోసం నోటిఫికేషన్ రాకపోవడం గమనార్హం. గతంలో వర్సిటీలే వేర్వేరుగా ఉద్యోగ ప్రకటనలు జారీచేసి నియామకాలు చేపట్టే విధానం అమల్లో ఉన్నది. దానివల్ల ఒకే అభ్యర్థి వేర్వేరు వర్సిటీల్లో ఉద్యోగాల్లో నియామకమైనప్పుడు మళ్లీ ఖాళీలు ఏర్పడుతున్నాయన్న అభిప్రాయాలున్నాయి. దానికితోడు ఒక్కో వర్సిటీ ఒక్కో విధానం అమలు చేయడం వల్ల గందరగోళం తలెత్తుతుందన్న సందేహాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వర్సిటీల్లో నియామకాల కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటుచేసింది. కమిటీ సిఫారసులను పరిశీలించి క్యాబినెట్ కామన్ బోర్డును ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి జూన్‌లోనే ఉత్తర్వులు విడుదల చేసింది.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మాకే ఖర్చు చేయాలి..



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరొక 10 సంవత్సరాల పాటు కొనసాగించేగా ఆర్డినెన్స్ జారీచేయడం పట్ల దళిత, గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి. ఈ సందర్భంగా స్థానిక గోకవరం బస్టాండ్ వద్దనున్న రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత, గిరిజన సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి విజయకుమార్, ఎల్వి ప్రసాద్, తాళ్లూరి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరొక 10 సంవత్సరాలు కొనసాగేలా ఆర్డినెన్స్ జారీచేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఖచ్చితంగా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు కేటాయిస్తున్న నిధులు దళిత, గిరిజనుల సంక్షేమానికి, అభ్యున్నతికి ఖర్చు చేయాలని డిమాండ్ చేసారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన నిధులు మళ్లీ వెనక్కి తెచ్చి దళితులకు ఖర్చు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. 30 సంవత్సరాల నుంచి దళిత సంఘాలు చేస్తున్న పోరాటం ఇన్నేళ్లకు సఫలీకృతం అయ్యిందన్నారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయించే నిధులు వారికే ఖర్చు చేయకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని మళ్లీ ఉద్యమ బాట పట్టడానికి దళిత సంఘాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయన్నారు. 10 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించారని గుర్తు చేసారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నక్కా సోమేశ్వరరావు, నిరీక్షణ జేమ్స్, పాము బాబూరావు, గారా త్రినాథ్, కె.అబ్బులు, చీకట్ల వెంకటలక్ష్మి, అర్ధాల కుమార్ బాబు, పల్లి చక్రవర్తి, బోడపాటి అంబేద్కర్, బి.శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా . నరసరావుపేట .జనవరి 23 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం లో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలో సోమవారం ప్రజల నుంచి సమస్యలను స్వీకరించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను కలెక్టర్ కు చెప్పుకొని పరిష్కరించాలని విన్నవించారు. ప్రజా సమస్యల ను సావధానం గా విన్న జిల్లా కలెక్టర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఓ వినాయకం లు సంబంధిత జిల్లా అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 153 మంది తమ సమస్యలను పరిష్కారం కోసం తరలివచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దివ్యాంగులకు సదరం ధృవీకరణ పత్రాలను అందజేశారు. స్పందన కార్యక్రమమానికి తరలివచ్చిన ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా కమిటి నిర్వాహకులు ఉచిత భోజన వసతులను కల్పిచారు. దాతలను జిల్లా కలెక్టర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా, రెవెన్యూ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సేవా మహిళ కన్వీనర్ బత్తుల లక్ష్మీ పద్మాలతను సన్మానించిన టౌన్ టి ఏ ఎల్ ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ ఫాతిమా



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 23 (ప్రజా పాలన ప్రతినిధి): మహాత్మా గాంధీ మహిళా సమైక్య టు టౌన్ టిఏల్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ ఫాతిమా ఆధ్వర్యంలో బిసి సేన మహిళా కన్వీనర్ బత్తుల లక్ష్మీ పద్మ లత కి సన్మానం నిర్వహించారు. సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట లో మహాత్మా గాంధీ మహిళా సమైక్య టు టౌన్ టిఏల్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ ఫాతిమా ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బిసి సేన మహిళా కన్వీనర్ గా గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా గా నియమించిన నరసరావుపేట పట్టణానికి చెందిన 19వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల లక్ష్మి పద్మలత ని సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కన్వీనర్ లక్ష్మీ పద్మ లత మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నాకు కన్వీనర్ బాధ్యతలు ఇచ్చిన ఆర్, కృష్ణయ్య కి అదే విధంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహత్మ గాంధీ పట్టణ మహిళా సమాఖ్య టు టౌన్ టిఏల్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ ఫాతిమా, మాల మహానాడు అధ్యక్షురాలు అనిలా, నరసరావుపేట 6వ వార్డు ఇంచార్జ్ లక్ష్మి, పాలపర్తి సామ్రాజ్యం, 5వ వార్డ్ సుజాత, షకీలా,సరోజినీ, జోష్ణ రజిని మరియు పట్టణ సమైక్య మహిళలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం అభినందనీయం...

### బెనిఫిట్ మెడికల్ బజార్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పిస్తూ కొనుగోలు ధరలకే మందుల విక్రయాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. విద్యాధరపురంలోని సితార ఎదురుగా నూతనంగా నిర్మించిన బెనిఫిట్ మెడికల్ బజార్ మందుల దుకాణాన్ని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మందులు, ధరలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో పోటీ పడుతూ పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఫార్మశీ రంగంలో రెండున్నర దశాబ్దాల అనుభవం ఉన్న తాతా వెంకట సుబ్రహ్మణ్యం బెనిఫిట్ మెడికల్ బజార్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. మందుల విక్రయాలపై 20 నుంచి 80శాతం వరకు రాయితీ ఇవ్వడంతో పాటు కేవలం రూ.10కే అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. బెనిఫిట్ మెడికల్ బజార్ అధినేత తాతా వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పడుతున్న వైద్య చికిత్స ఔషధాల ఖర్చులను గణనీయంగా తగ్గించేందుకు ఫార్మా రంగంలో తమకున్న 25సంవత్సరాల అనుభవాన్ని మేళవించి వ్యాపారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్స్ ద్వారా మందులను రాయితీ ధరలకే ఇవ్వడంతో పాటు డోర్ డెలివరీ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రముఖ సినీనటి నవీనా జాక్సన్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా సేవా దృక్పథంతో పేద ప్రజల అవసరార్థం 80శాతం రాయితీతో బెనిఫిట్ మెడికల్ బజార్‌ను అందుబాటులోకి తీసుకురావడాన్ని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బెనిఫిట్ మెడికల్ బజార్ అభివృద్ధికి తాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పిస్తానని తెలిపారు. ప్రారంభోత్సవంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, పలువురు నగర ప్రముఖులు విచ్చేసి నిర్వాహకులను అభినందించారు.

## స్పందన అర్జీలకు క్షణమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్





బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 23: స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు మా సమస్యలు పరిష్కరించాలని అర్జీల ద్వారా కలెక్టర్ ను వేడుకున్నారు. 105 అర్జీలు స్పందనలో నమోదు కాగా, వచ్చిన బాధిత ప్రజల విన్నపాలను కలెక్టర్ సావధానంగా విని అక్కడికక్కడే పరిష్కారమార్గం చూపారు. కొన్నిటిని సంబంధిత శాఖల అధికారులకు పురమాయించగా, మరికొన్నిటిని పరిశీలన, విచారణకు ఆదేశించారు.జగనన్నకుచెబుదాముపోర్టల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలనుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వయంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. గడువులోగా,పరిష్కరించడానికి మండలస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేయాలన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాము పోర్టల్లో వచ్చే అర్జీలు పునరావృతంగాకుండా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. దీర్ఘకాల సెలవులు, మెడికల్ లీవ్స్, ప్రసూతి, తదితర సెలవులు పొందిన ఉద్యోగులపై సమగ్ర నివేదిక కలెక్టరేటుకు అందించాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విధుల నిర్వహణలో నిర్లిప్తంగా వ్యవహరిస్తూ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మెప్మాలోని చీరాల సిటీ మేనేజర్ రాణిని సస్పెండ్ చేయాలని మెప్మా పి.డి.ని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. కె. లక్ష్మీ శివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పందనలో 85 వినతులు స్వీకరించిన కలెక్టర్



నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యమైన విధంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అందిన 85 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. స్పందన ఫిర్యాదులను పరిష్కారం చేసేటప్పుడు ఫిర్యాదుదారునితో మాట్లాడుతున్న ఫోటో అప్ లోడ్ చేయాలని, సమస్య పరిష్కారం కాకముందు, పరిష్కారం అయిన తర్వాత ఫోటోలను అప్ లోడ్ చేయని ధరఖాస్తును పరిష్కరించబడినదిగా పరిగణనలోకి తీసుకోవడం జరగదని కలెక్టరు తెలిపారు. జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో స్పందన పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును 24 గంటలలోగా ఓపెన్ చేసి సంబంధిత శాఖకు సంబంధించినది అయితే ఓకే బటన్ క్లిక్ చేయాలని ,వేరే శాఖకు సంబంధించినది అయినట్లయితే సంబంధిత ఎండార్సుమెంటుతో వెనుకకు పంపాలని కలెక్టరు సూచించారు. స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి, సబ్ కలెక్టరు కలెక్టరు ఎం. సూర్యతేజ, జీఎస్ డబ్ల్యూఓ కె.సి.హెచ్ అప్పారావు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూసమస్యలు , రేషన్ కార్డులు ,పించన్లు, హౌసింగ్, భూమి తగాదాలు, మత్యశాఖ , వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమం తదితర సమస్యల పై వినతులు అందాయి.

## గోకవరంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు



ప్రజా పాలన జనవరి 23 గోకవరం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజు సందర్భంగా ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజలతో పాటు మహిళా సంఘం ఆధ్వర్యంలో లలితా సహస్ర పారాయణం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా జై వాసవి, జై జై వాసవి అంటూ ఆలయంలో అమ్మవారిని పూజించారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వైద్య నిర్ధారణ శిబిరం



నందిగామ జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని జడ్పీహెచ్ స్కూల్ ఆవరణ నందు సర్వ శిక్షణ అభియాన్ మరియు పాఠశాల విద్యాశాఖ వారి ఆ ధ్వర్యంలో నందిగామ డివిజన్ పరిధిలో ప్రత్యేక అవ సరాలు కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత స హాయ ఉపకరణాల కొరకు వైద్య నిర్ధారణ శిబిరం ని ర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 200 మం ది విద్యార్థినీ విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకు న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్ఓ అశోక్ ఎల్ వెంకటేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి బి బా లాజీ నాయక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాంబా బు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్పందన కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రరావు



నందిగామ జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొత్తం 8 అర్జీలు వచ్చినవివీటిలో2-పంచాయతీరాజ్2రెవెన్యూ2-పోలీస్ డిపార్ట్మెంట్ 2-సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్స్ కు సంబంధిచినవిగా పేర్కొన్నారు. త్వరితగతిన ఈ అర్జీ లకు పరిష్కారం చేసే విధంగా ప్రయత్నిస్తానని ఆర్డిఓ పేర్కొన్నారు

## యానాదులకు ఇచ్చిన భూమి ని ప్రభుత్వం వెంటనే వారికి కేటాయించాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 23 (ప్రజా పాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గాంధీనగర్ సంఘం గ్రామ యానాదులకు గత 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కేటాయించిన 600 ఎకరాల భూముల్లో మరల ప్రభుత్వమే ఒంగోలు కెనాల్ కోసం 400 ఎకరం తీసుకోగా మిగిలిన భూమి స్థానికంగా రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు ఆక్రమించడంతో ఆ గ్రామ యానాదులు పూర్తిగా నిర్వాసితులై గతనాలుగైదు సంవత్సరాలుగా బొల్లాపల్లి తాసిల్దారు ఆర్డిఓ అలాగే పలనాడు జిల్లా కలెక్టర్ల దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కరించకపోవడంతో ఆ గ్రామ యానాదులు మరల తమ భూములు తమకు ఇప్పించాలని ఈరోజు పల్నాడు జిల్లా కలెక్టర్ కి స్పందన కార్యక్రమంలో అర్జీ ఇవ్వడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రసన్నకుమార్ పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు సియాసి నాయకులు శిఖరం చిన్నమరియు రెడ్డి యానాది కో-ఆపరేటివ్ సొసైటీ నాయకులు తుపాకుల పులి రాజు బొజ్జ సుందర్రావు ఇంకా 60 మంది యానాదులు పాల్గొనడం జరిగింది.

## ప్రజారోగ్యానికి పెద్ద పేట: ఎమ్మెల్యే కిలారి

పొన్నూరు జనవ రి23( ప్రజా పాలన ప్రతినిధి) పొన్నూరు పట్టణంలో ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలు డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ల నూతన భవనాల ను సోమవారం ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి పథకాలలో భాగంగా పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్య సదుపాయం అందించేందుకు అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం కొరకు రెండు కోట్ల రూపాయల నిధులను పొన్నూరు ప్రాంతానికి ఇవ్వటం జరిగిందన్నారు. ఈ వైద్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్ రాధ, వైద్య సిబ్బందితోపాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలి: నక్కా కాంతారావు



బాపట్ల:అంబేద్కర్ తాను రాసిన రాజ్యాంగ రచనను 1946 నవంబర్ 26 న సమర్పించారు దాన్ని ఆమోదించిన భారత ప్రభుత్వం 1950 జనవరి 26 న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చింది అప్పటినుండి ఆరోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నాము కానీఈ వేడుకల్లో అంబేద్కర్ చేసిన సేవల గురించి గుర్తుచేసుకోవడం కాదు కదా, కనీసం ఆయన ఫోటో ను కూడా పెట్టకుండా విస్మరిస్తున్నారురాజ్యాంగానికి సంభంధం లేని వ్యక్తుల ఫోటో లు పెట్టి దండలు వేసి దండం పెడుతున్నారు.విద్య. ఉద్యోగం, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్స్, ఓటు హక్కు ఇలా ప్రజలకోసం ఎన్నో హక్కులను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు అంబేద్కర్ లేకుంటే అసలు ఈ రాజ్యమే లేదు.కానీ ప్రభుత్వాలు, పాలకులు, పౌర సమాజంరిపబ్లిక్ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండా విస్మరిస్తున్నారుఅందుకే రాష్ట్ర ప్రభుత్వం రిపబ్లిక్ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని ప్రత్యేక G O ను ఇవ్వాలి. ఈ మేరకు అన్ని జిల్లా ల కలెక్టర్లకు ఆదేశాలు జరిచేయాలనీ డిమాండ్ చేస్తున్నాము అదే విధంగా ప్రతి కలెక్టర్ తమ బాధ్యతగా ఘనతంత్ర వేడుకలను అంబేద్కర్ ఫోటో పెట్టి జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాముఆలా జరుపని వారిని రాజ్యాంగ వ్యతిరేక శక్తులుగా గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను

## వరల్డ్ రికార్డ్ సాధించిన కార్తీక్ సింగంపల్లి




రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి :రాజమహేంద్రవరం నగరానికి చెందిన ఉద్యమ నేత డా. కార్తీక్ సింగంపల్లి ఓయాసిస్ వరల్డ్ రికార్డ్స్ ను సాధించి అత్యంత అరుదైన గుర్తింపును పొందారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ విభాగాల్లో కృషి చేసిన వారిని నామినేట్ చేసి ఫైనల్ విజేతలకు అవార్డులు అందించే ఓయాసిస్ వరల్డ్ రికార్డ్స్ ఈ ఏడాది అత్యంత ప్రభావంతమైన సామాజిక ఉద్యమ విభాగంలో 2620 మంది పోటీపడిన డా. ఏ.పి.జె అబ్దుల్ కలాం అవార్డును కార్తీక్ సింగంపల్లి సొంతం చేసుకున్నారు. ఈ అవార్డును ఆదివారం ఉదయం ఢిల్లీలో జరిగిన ఓయాసిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏడు ప్రపంచ దేశాల ప్రతినిధుల సమక్షంలో అందుకున్నారు. ఇటీవలే మలేసియా ఇంటర్నేషనల్ వారు అంతర్జాతీయ స్థాయిలో ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ ను అందుకున్న అత్యంత చిన్న వయసు కలవాడిగా రికార్డును నెలకొల్పారు. అనంతరం తన పుట్టినరోజు సందర్భంగా భారత దేశంలోనే అత్యంత ఎత్తైన హిమాలయా పర్వత శిఖరం రియా పర్కిల్ పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి సాహస యాత్రికుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు మేరుగు నాగార్జున, తానేటి వనిత, రోజా సెల్వమణి, మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఎం.పిలు భరత్ రామ్, వంగా గీత, ఆర్. కృష్ణయ్య, ఎం.ఎల్.ఏలు రాజా, కన్నబాబు, రుడా చైర్మన్ షర్మిల రెడ్డి, సినీహీరో తొట్టెంపూడి వేణు తదితరుల నుండి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థి దశ నుండే సమాజంలోని సమస్యల పట్ల ఉద్యమాలు ప్రారంభించిన కార్తీక్ సింగంపల్లి వరుసగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది రాజమండ్రి నగరానికి గౌరవం తీసుకురావడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### బహిరంగసభలకు ఉపయోగపడే బీటా3 సౌండ్ సిస్టమ్



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: పదినుంచి ఇరవై వేలమందికి పైగా హాజరయ్యే భారీ బహిరంగ సభలకు,క్రైసవ మహాసభలకు బీటా 3 ఆడియో సౌండ్ సిస్టమ్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సౌండ్ సిస్టమ్ సౌత్ ఇండియా పంపిణీ సంస్థ డెక్కన్ మ్యూజిక్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధులు చెప్పారు. గోదావరి గట్టున ఉన్న త్యాగరాజ నారాయణ ఫంక్షన్ హాలులో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బీటా 3 సౌండ్ సిస్టమ్ లైవ్ డెమో జరిగింది.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాస్టర్లు, ప్రైవేటు సౌండ్ సిస్టమ్స్ యజమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బీటా 3 సౌండ్ సిస్టమ్ సౌత్ ఇండియా పంపిణీ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఆడియో సిస్టమ్ మనకు కొత్త అయినప్పటికీ ఇప్పటికే సుమారు 80 నుంచి 100 దేశాల్లో బీటా 3 ఆడియో సౌండ్ సిస్టమ్ ప్రాచుర్యం పొందిందన్నారు.భారీ బహిరంగ సభలు జరిగినప్పుడు వక్తల ప్రసంగాలు ఈ ఆడియో సిస్టమ్ ద్వారా అందరికీ స్పష్టంగా వినపడడానికి దోహదపడుతుందని చెప్పారు. వేలాదిగా జనం తరలివచ్చిన సభల్లో కూడా వక్తలు,ప్రసంగీకుల సందేశాలు చివర వరుసలో ఉన్న వారికి కూడా వినిపించేలా చేయడం బీటా 3 సౌండ్ సిస్టమ్ ప్రత్యేకత అని వివరించారు.తక్కువ ధరకు అందుబాటులో ఉండే ఈ ఆడియో సౌండ్ సిస్టమ్ ను కొనుగోలు చేయడంవల్ల ప్రైవేటు సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వారికి అద్దె రూపంలో త్వరితగతిన ఆదాయం సమకూరుతుందని చెప్పారు. శ్రీ సత్య సౌడ్ సిస్టమ్ అధినేత గుళ్ళిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ లైవ్ డెమో కార్యక్రమంలో మండపేటకు చెందిన సి.హెచ్.రాజు, జిల్లా లోని వివిధ ప్రైవేట్ సౌండ్ సిస్టమ్స్ యజమానులు, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## రాజేష్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం...



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల ధవళేశ్వరంలో హత్యకు గురైన ఆండ్ర రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హామీయిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సోమవారం పరామర్శించారు. రాజేష్ తల్లిని వారు ఓదార్చారు. ఈసందర్భంగా రాజా విలేఖర్లతో మాట్లాడుతూ జరిగిన ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఏడాది క్రితమే తండ్రి కన్నుమూయడంతో రాజేష్ రెక్కల కష్టం పైనే ఆ కుటుంబం ఆధారపడివుందని,ప్రస్తుతం రాజేష్ కూడా చనిపోవడంతో పరిస్థితి హృదయవిదారకంగా ఉందన్నారు.చేతికి అందివచ్చిన కొడుకు అతి కిరాతకంగా చనిపోవడంతో ఆ తల్లి రోదన వర్ణనాతీతంగా ఉందన్నారు.రాజేష్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించడానికి చందన నాగేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని రాజా ప్రకటించారు. అద్దె ఇంట్లో ఉంటున్న రాజేష్ కుటుంబానికి సొంత ఇల్లు సమకూరుస్తామన్నారు.రాజేష్ హత్యకు కారకులైన వారిపై కఠినచర్యలు తీసుకునేలా పోలీసు శాఖ ద్వారా కృషిస్తామని రాజా తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడె ప్రవీణ్, వాసంశెట్టి గంగాధర్,మాజీ ప్రెసిడెంట్ పిన్నిటి ఏకబాబు,మాజీ వార్డ్ మెంబెర్ చంటి, తలారి ప్రసాద్, బాషా,పలువురు వైసీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు: టిడిపి నాయకులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 23 ( ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు, నాయకులు కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లోకేష్ బాబు కి నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, అలానే ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తెలుగుదేశం పార్టీని నిత్య నూతన ఉత్తేజంతో నడిపిస్తున్న యువకిషోరం నారా లోకేష్ అని, ఆయన సారాధ్యంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, హెచ్ ఆర్ డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్, యువ నాయకులు కడియాల లలిత్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మి, రాష్ట్ర అంగన్ వాడి అధికార ప్రతినిధి గంగినేని లీలావతి, రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి అత్తలూరి సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పోనుగోటి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత మీడియా కో ఆర్డినేటర్ పులుకూరి వెంకట్రావు, టిడిపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ , అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మేత కోటిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటా నాయక్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పూదోట జోసఫ్ అనిల్, నాయకులు పులిమి రామిరెడ్డి, బండారుపల్లి విస్వేశ్వరావు, మండలపు వెంకటరత్నం, షేక్ రఫీ, మధు, కూరపాటి శ్రీనివాసరావు, రామ కృష్ణ, వెంకట్, పూదోట వంశి, సాల్మాన్, విజయ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జబర్దస్త్ షో ముసుగులో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కలుషితం చేస్తున్నారు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: పవన్ కళ్యాణ్ ప్రవర్తన మెగాస్టార్ కుటుంబానికి చెడ్డపేరు తెస్తుందా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేసారు. జబర్దస్త్ షో ద్వారా ప్రజలకు బాగా దగ్గరైన రోజా, నాగబాబు, ఆది లు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కలుషితం చేస్తున్నారని , మంత్రి గా ప్రజాప్రతినిది భాధ్యతలను మరిచి మాట్లాడుతున్న రోజా, నటుడిగాను, జనసేన నేతగాను నాగేంద్రబాబు అదుపుతప్పి మాట్లాడటం, అనుభవా రాహిత్యంతో శృతి మించి మాట్లాడుతున్న ఆది ల ప్రవర్తన జబర్దస్త్ షో కు చెడ్డపేరు తెస్తున్నాయని, హాస్య వేదికగా ప్రజల హృదయాల్లోకి చేరుకున్న జబర్దస్త్ ప్రోగ్రాంను వీరి రాజకీయ సొంత ప్రయోజనాలకు దారి చేసుకుంటున్నారని, వినోదాన్ని పండించాలి, మెప్పించాలని, అమ్ముకోవాలి అనుకోకూడదని, వీరికి జబర్దస్త్ నిర్వాహకులు కల్పించిన వేదికను కలుషిత పరచకూడదనే విజ్ఞత లేకపోవటం దురదృష్టం అని, జబర్దస్త్ వేదిక రాజకీయ విమర్శలకు వేదికగా మారుతుందని, రోజా, నాగబాబు లు నటులుగా కన్నా జబర్దస్త్ వేదికగా ఎక్కువ శాతం ప్రాచుర్యం పొందుతున్నారని, నిర్వాహకులు కఠినంగా దృష్టి సారించి వీరిని జబర్దస్త్ షో నుండి తొలగించి వేదిక పవిత్రను కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివి రమణమూర్తి, లంక దుర్గాప్రసాద్ , సత్తి వెంకటరెడ్డి, ఎండి హుస్సేన్త, సిమ్మా దుర్గారావు , వల్లి శ్రీనివాసరావు, వాడపల్లి జ్యోతిష్ , వనుం శ్రీనివాసరావు , బత్తెన శివ , బత్తెన రమణ , దోషి నిషాంత్ , వర్దనపు శరత్ కుమార్ , కారుమూరి శిరీష , కారుమూరి యుగంధర్ , గుడ్ల సాయి దుర్గాప్రసాద్ , బసా సోనియా , మాసా అప్పాయమ్మ , నాగూరి అన్నపూర్ణ , నాగూరి బాబీ తదితరులు పాల్గొనియున్నారు.

## లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా సుదర్శన యాగం నిర్వహించిన కుడుపూడి సత్తిబాబు



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర అభివృద్ధి ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐ.టీ శాఖామంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేయ సంకల్పించిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుడుపూడి సత్తిబాబు రాజనగరం నియోజకవర్గంలోని కోరుకొండలో గల అత్యంత పురాతన మరియు చారిత్రాత్మక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుదర్శన యాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ రోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నారా లోకేష్ కు ప్రజా క్షేత్రంలో అద్భుతమైన విజయం లభించి తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ సుదర్శన యాగంలో రాజనగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ పాల్గొని యాగ సంకల్పం సిద్ధించి రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకున్నారు. అనంతరం ఈ హోమానికి హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి బూరుగుపల్లి రాఘవులు, రాజానగరం తెలుగు యువత అధ్యక్షులు పీతా శ్రీనుబాబు, దొమ్మిడి తేజ, గుబ్బల పండు, కోటా గోవిందరాజులు, మునసా అప్పారావు మరియు 100 పైగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





పల్నాడు జిల్లా వినుకొండ జనవరి 23 (ప్రజా పాలన ప్రతినిధి.):వినుకొండ పట్టణంలోని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు గారు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసారులి. ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తు, ప్రజల కోసం ప్రజా నాయకుడుగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "యువగళం" నినాదం తో చేపడుతున్న పాదయాత్రకి ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముందుకు సాగాలని అన్నివేళల మేమంతా తమరికి సైన్యంగా ఉండి రాష్ట్ర సుభిక్షం కోసం పాటు పడుతున్న మీ కష్టం లో మేము కూడా బాగమై అండగా నిలుస్తామని అన్నారులి .లోకేష్ బాబుకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక పాదయాత్రను అనుమతి ఇవ్వకుండా అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నం చేసిన వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతుందని,ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజా బలంమే మాకు మద్దతు ఉన్నప్పుడు ఎవరేమి చేయలేరని , ఖచ్చితంగా పాదయాత్ర విజయవంతం అవుతుంది అని ఈ సందర్భముగా తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలలో 98% పూర్తి చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది ఎమ్మెల్యే మొండితోక జగన్



కంచికచర్ల జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కరపత్రం అందజేస్తూ ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని వారికి పిలుపు నిచ్చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98% అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు పేర్కొన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలకు కట్టుబడి సీ ఎం పరిపాలన చేస్తున్నారని- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని,నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న సీఎం జగనన్నకు మళ్ళీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ %డ% పట్టణ పార్టీ కన్వీనర్ వేమా సురేష్ బాబు - ఎంపీటీసీ %డ%మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, ఈవో రవికుమార్, వార్డు సభ్యులు -ఎంపీటీసీ సభ్యులు ,స్థా నిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు



వీరులపాడు జనవరి 23 ప్రజాపాలనప్రతినిధి: నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ 126 జన్మదిన వేడుకలు (పరక్రమ్ దివస్ )ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పశ్చిమ కృష్ణా నేతాజీ యువజన సంఘాల కో ఆర్డినేటర్ చీదిరాల భారతరెడ్డి పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మాట్లాడుతూ నేతాజీ అని మూడక్షరాలు పాల కగానే భాతీయుల మన్నుసలు ఉత్కట్టట్ట భరితమౌ తాయి హృదయాలు శ్రద్ధ తో నిండిపోతాయి నేతలెం దారుండా మన కల్లేదుట నిలిచేది శుభోస్ చంద్రబోస్ మాత్రంమే ఐ.సి.ఎస్ నే వదలి స్వతంత్ర్య పోరాటం లోపాల్గొన్నారన్నారు అనేక సార్లు జైలుకి వెళ్ళినారు, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు గాను ఒకేసారి ఎంపికయినారు రెండవసారి భోగరాజు పట్టాభి సీ తారామయ్య పై గెలుపొంది తరువాత పార్వర్డ్ బ్లాక్ పార్టీ ని స్థాపించినారు, మొదటి ప్రపంచ యద్ధంలో ప ట్టుబడిన బడిన భారతీయ సిపాయిలను విడిపించి వారితో ఇండియన్ నేషనల్ ఆర్మీ ని స్థాపించి రెండవ ప్రపంచ యద్ధం సమయం లో బ్రిటిష్ వారిని ఇంపాల్ వరకు ప్రారద్రోలి జాతీయ జండాను ఎగరేయడం జరిగింది, జయంతిలే కానీ వర్ధింతులు లేని నేత సుభాష్ చెంద్రబోస్. నాటి నుండి నేటి వరకు వివాదాస్ప దంగా మిగిలిన ఆయన మృత్తువు చాలా బాధాకరం, ఆయన ఆశయాలు నేటి యూవతకు ఆధార్సం అని అన్నారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో నేతాజీ యూత్ నాయకులు కాజా వెం కట గోపి, బోనాల జగన్, కోటేరు వెంకటశివారెడ్డి దొడ్డా శ్రీనివాస్, ఉమ్మా వెంకటప్పారెడ్డి, గ్రామ పెద్దలు భీమవరపు సాంబిరెడ్డి, పడిగాల బూసి, కొటయ్య, ఆవుల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వేగం కన్నా క్షేమంగా ఇంటికి చేరుకో.. ప్రతి డ్రైవర్ ఆలోచించాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 23 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రభుత్వం అందిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాలపై మరింత అవగాహన పెంచుకొని " వేగం కన్నా క్షేమం ఇంటికి చేరుకోవడమే " చాలా ముఖ్యమని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. సోమవారం నరసరావు పేట పట్టణం లోని ఎస్,ఎస్,ఎన్. కళాశాల లలిత కళావేదిక లో జాతీయ రహదారి భాద్రతా వారోత్సవాలు లో భాగంగా పల్నాడు జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి,నరసరావు పేట నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి లు హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం రహదారి భద్రతా వారోత్సవాల ఆవశ్యకతను అతిధులు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అభివృద్ధి చైర్మన్ చుక్కపల్లి రమేష్, నరసరావు పేట నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి వాహన ధారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇప్పటివరకు వాహనాలను నడుపుతూ ఒక్క ప్రమాదం జరగకుండా చూస్తున్న పలువురు డ్రైవర్లను అతిధులు సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన వారితో ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అతిథులు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారులు, డ్రైవర్లు,వైద్య ఆరోగ్య శాఖ అధికార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్ (జనవరి 23, 1897 ) జన్మించారు భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది జననం ఉన్న మరణం లేని ఏకైక వ్యక్తి సుభాష్ చంద్రబోస్ ఆయన జన్మదినాన్ని జై జవాన్ ఫౌండేష సభ్యులు ఈరోజు తాళ్లవలస మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ లో ఉన్న చిన్నారులకు ఆయన గురించి వివరించి ఆయన జన్మదిన పురస్కరించుకొని అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు ఇటువంటి మహనీయుల జీవిత కాదని పలువురికి వివరించడం అదేవిధంగా స్మరించుకోవడం మాకెంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు ప్రెసిడెంట్ కుప్ప రాజశేఖర్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను సెక్రటరీ ముడసల కార్తీక్ ట్రెజరీ కుప్ప రామలక్ష్మి రాము మరియు తదితరులు పాల్గొన్నారు

## మురారిలో ఘనంగా యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 23: గండేపల్లి మండలం మురారి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మురారి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి దివంగత టిడిపి నేత కందుల కొండయ్య దొర విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 27న యువనేత నారా లోకేష్ చేపట్టనున్న యువ గళం పాదయాత్ర ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాక్షస పరిపాలనపై సమరభేరి మోగించి ఈ రాష్ట్రంలో ప్రజల కష్టాలు బాధలు తెలుసుకుని రాబోయే రోజుల్లో సూపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజారావు,( రాజు) క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ, గోరజాల వెంకన్న దొర, కంటిపూడి రామయ్య, గద్దె అబ్బన్న, ఉండవిల్లి శ్రీను, సుంకవిల్లి వీర్రాజు, జాస్తి కృష్ణ జాస్తి వాసు ఆల్ల కృష్ణ నిమ్మలపూడి రాంబాబు నిమ్మలపూడి శ్రీను జాస్తి బంగార్రాజు, చేవా వెంకటరాజు, సజీవి కొడవలి కృష్ణ ,చెవా నల్లబ్బు, ఉండవిల్లి బుల్లి రాజు, మురారి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరు రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు బర్రె మురళి, మండల అధ్యక్షుడు దొంగ మురళి, మండల ప్రధాన కార్యదర్శి కోలపర్తి శివకృష్ణల ఆధ్వర్యంలో తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు చేతుల మీదుగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ కొల్లు పెద్దిరాజు, మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పొన్నాల నాగబాబు, తుమ్మలపల్లి లక్ష్మీ నారాయణ, అధికారి అనంతరామారావు, సంకు భాస్కర నాయుడు, తాడివాడ రమేష్ బాబు, ఎండి మౌలాలి ఖాన్, తమరాపు వెంకటేశ్వరరావు, కోరాడ పాపారావు, మహిళా నేతలు తిరుమాని శశిదేవి, కొలచన శ్రీ పద్మ, బస్వాని నాగమణి, గుడాల సునీత, పట్టణ, మండల బూత్ క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, అనుబంధ కమిటీల నాయకులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిష్కార వేదికగా స్పందన కార్యక్రమం

## కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో 197 ఆర్జీలు స్వీకరణ



అమలాపురం జనవరి23 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం జిల్లాస్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార వేదికగా స్పందన కార్యక్రమం స్థానిక అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా కలెక్టరేట్ స్పందన హాలులో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం గా ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశిత వ్యవధిలో నాణ్యతతో పరిష్కరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తి బాబులు కలెక్టరు అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 197 అర్జీలు అర్జదారుల నుండి స్వీకరించారు. వివిధ సంక్షేమపథకాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన, పేదలందరికీ ఇళ్లు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, సామాజిక భద్రత పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యటన వెళ్ళిన సందర్భంలో గ్రామ సచివాలయంలో మీ మీ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కారంపై ప్రత్యే కమైన దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. .ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్ర మంలో అందిన అర్జీల పరిష్కా రానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి సందర్శన ఫొటోలను స్పందన పరిష్కార వేదిక యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. స్పందన అర్జీల పరిష్కార నాణ్యతా ప్రమాణాలను యాధృచ్ఛికంగా తనిఖీ చేయడం జరుగుతుందని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీదారుని నుంచి వినతులు స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తూ గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రభు త్వ పనితీరు పట్ల అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందిం చాలని అధికారులను ఆదేశించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా పూర్తి సంతృప్తి కరంగా పరిష్కారానికి ప టిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నిబంధనలకు లోబడి పరిష్కార మార్గాలు సంతృప్తికరంగా చూపాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. కొత్తపేట మండలం ఆవిడి గ్రామానికి చెందిన బూడిగ నాగభూషణం అనే దివ్యాంగునకు జిల్లా కలెక్టర్ స్పందనలో అందిన అర్జీపై వెంటనే స్పందించి ట్రై సైకిల్ ను విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉచితంగా అందించారు ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి టి వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ జైపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు, జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారిని డాక్టర్ పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ భరత్ లక్ష్మి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి రవి సాగర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి మల్లికార్జునరావు, జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ వి ప్రసాద్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికా రి వి శివ శంకర్ ప్రసాద్, గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య విభాగపు సూపరింటెండెంట్ ఇంజనీర్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, జలవనులశాఖ ఇఇ రామ్ గోపాల్ ఐ సి డి ఎస్ పి డి జివి సత్యవాణి ,సహాయ కార్మిక కమిషనర్ నాగలక్ష్మి , జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ పాపారావు, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు టీ తులసి, సర్వే విభాగపు సహాయ సంచాలకులు గోపాలకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, మత్స్యశాఖ జేడీ షేక్ లాల్ మహమ్మద్ డ్వామా పిడి ఎస్ మధుసూదన్ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కే తులసి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ పాపారావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంటిబాబు, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎం బాబురావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



జగ్గయ్యపేట జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమా రుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా ఆ యన ఫోటోతో కూడిన కేకును కట్ చేసి లోకేష్ కు జ న్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూఏపీలోని అన్ని ప్రాంతాలూ ఐటీ రంగంలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో విశా ఖ పట్నం,అమరావతి,తిరుపతి, అనంతపురం లో ఐటి క్లస్టర్లు ఏర్పాటు చేయించిన ముందుచూపున్న యువ నేత నారా లోకేష్ అన్నారు. అదేవిధంగా ఈనెల 27వ తేదీ నుంచి యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్ర ధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేయుచున్న యువ గలం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు ,శ్రీరాం ధనుంజయ(చిన్నబాబు),మేక వెంకటేశ్వర్లు,కట్టా వెం కట నరసింహారావు, కొఠారి సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కా నూరి కిషోర్,షేక్ అన్వర్, గునుగు భాస్కర్, షేక్ మ దార్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి నారా లోకేష్: జన్మదిన వేడుకల్లో కారంపూడి మండల టిడిపి నాయకులు



కారంపూడి... ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా కేక్ కట్ చేసి నారా లోకేష్ కు 40 వజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య మాట్లాడుతూ లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తెలుగుదేశం పార్టీని నిత్యం నూతన ఉత్తేజంతో నడిపిస్తున్న యువకిశోరం నారా లోకేష్ అని ఆయన సారాధ్యంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారు అన్నారు. జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పలికి యువతకు భవిత మీద ఆశలు కల్పించేందుకు యువనేత నారా లోకేష్ చేపడుతున్న యువ గళం పాదయాత్ర ను విజయవంతం చేసి ఈ వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపే వరకూ టీడీపీ నాయకులు కార్యకర్తలు అవిశ్రాంత పోరాటం చేయాలని కోరారు. నారా లోకేష్ భవిష్యత్తు లో ఉన్నత పదవులు అలకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నాం లక్ష్మీనారాయణ,మాజీ అధ్యక్షులు చప్పిడి రాము,పట్టణ అధ్యక్షులు కటికలా బాలకృష్ణ,తండా మస్తాన్ జాని,తోట నరసింహారావు,నాగారపు రామకృష్ణ, ఎస్ పి ఆర్ కృష్ణ,నన్నేసా,తుపాకుల రత్తయ్య, బాలూ నాయక్,బాజి,కోధాటి ప్రభాకర్,కర్నాటి మహేష్, పూర్ణ ,బండారు శివ,వలి,జాని బాషా,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 101 టెంకాయలతో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మది న వేడుకలు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వ హించారు అనంతరం మండల పరిధిలోని అంబారు పేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానం నందు 101 టెంకాయలతో కొట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూమాటల్లో కాకుండా చే తల్లో తన పనితీరును చూపిస్తున్న నాయకుడు లోకే ష్ అన్నారుభవిష్యత్ లో తాత, తండ్రిని మించిన నా యకుడుగా పేరు తెచ్చుకుని వారి ఆశయాలు నెరవే ర్చాలని నందిగామ నియోజకవర్గం తరపున శుభా కాంక్షలు తెలియచేస్తున్నామన్నారు

## నిరుపేదలకు అండగా కొవ్వలి ఫౌండేషన్



నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : కష్టాలలో ఉన్న నిరుపేద కుటుంబాల వారిని ఆదుకోవాలనే సదాశయంతో కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కొవ్వలి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేదలకు సేవలందించడంతోపాటు వారికి విద్య, వైద్యానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని కొవ్వలి ఫౌండేషన్ సభ్యుడు సంకు భాస్కరనాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని రుస్తుంబాద కొత్తకాలనీకి చెందిన చేగొండి నాగ శ్రీనివాసరావు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. స్నేహితుల ద్వారా శ్రీనివాసరావు ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు శ్రీనివాసరావుకు అవసరమైన మందులను ఆయన కుటుంబ సభ్యులకు భాస్కరనాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర నాయుడు మాట్లాడుతూ పేదలకు, ఆపదలో ఉన్నవారికి చేయూతను అందించాలనే ఉద్దేశ్యంతో రామ్మోహన్నాయుడు కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేశారని ఫౌండేషన్ ద్వారా వేలాది మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వందల మందికి కళ్లజోళ్లు, మందులు అందజేశామని ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన బాధితులకు కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నంద్యాల బాబు, నిమ్మకాయల బాబ్జీ పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం చేయాలి: డాక్టర్ రాజ్యలక్ష్మి



తణుకు, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ కమిటీ ఆధ్వర్యంలో తణుకు పట్టణంలోని వినాయకుడి గుడిలో నారా లోకేష్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా శ్రేయస్సు, యువత సంక్షేమాన్ని కోరుతూ యువగళం పేరుతో నాలుగువందల రోజుల పాటు నాలుగు వేల కిలోమీటర్ల మహాపాదయాత్రను ఈనెల 27వ తేదీన కుప్పం నుంచి నారా లోకేష్ ప్రారంభించనున్నారని ఆయన పాదయాత్ర విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్రంలోని యువత ప్రతి ఒక్కరు యువగళం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్ కు సంఘీభావం తెలిపి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అవినీతిమయమైన వైసీపీ ప్రభుత్వంపై ప్రజల తరపున నారా లోకేష్ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని అన్నారు. కోవిడ్ సమయంలో 10వ తరగతి పరీక్షల రద్దు, ఏపీపీఎస్సీ పరీక్షల్లో అక్రమాలు, కానిస్టేబుళ్ళ వయోపరిమితి పెంపు తదితర సమస్యలపై ప్రభుత్వంతో నారా లోకేష్ పోరాటం అద్వితీయమని అటువంటి వ్యక్తికి రాష్ట్ర యువత, నిరుద్యోగులు వెన్నంటి ఉండి యువగళం పాదయాత్ర విజయవంతానికి కృషి చేయాలని యువతకు మంచి భవిష్యత్తు కావాలన్నా, రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారాలన్నా నారా లోకేష్ పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని డాక్టర్ రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి తణుకు రేవతి, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు తమరాపు రమణమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు సత్యవాణి, చిట్టిపాప, పలువురు మహిళా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిల్ రాజు అన్నట్లేగా సూపర్ స్టార్ ను తీసుకు వచ్చాడే...!



తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హైదరాబాద్ వచ్చాడు. వారసుడు సినిమా యొక్క సక్సెస్ సెలబ్రేషన్ లో పాల్గొన్నాడు. దిల్ రాజు నిర్మించిన వారిసు సినిమా తమిళనాట భారీ విజయాన్ని సొంతం చేసుకుని అత్యధిక వసూళ్లను నమోదు చేస్తూ దూసుకు పోతోంది. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆశాజనకంగా లేకున్నా కూడా అక్కడ వస్తున్న కలెక్షన్స్ తో దిల్ రాజు కాంపౌండ్ ఫుల్ హ్యాపీగా ఉన్నట్లుగా తెలుస్తోంది.తెలుగు లో ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు అవుతున్నాయని మేకర్స్ పేర్కొన్నారు. తాజాగా హైదరాబాద్ లో సినిమా యొక్క సక్సెస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సక్సెస్ పార్టీలో హీరో విజయ్ పాల్గొన్నాడు. సినిమా ప్రమోషన్ కోసం హైదరాబాద్ కు విజయ్ ని తీసుకు వస్తాను అంటూ మీడియా సమావేశంలో దిల్ రాజు పేర్కొన్నాడు.సినిమా విడుదలకు ముందు విజయ్ ని హైదరాబాద్ కు తీసుకు రాలేక పోయిన దిల్ రాజు విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో పార్టీకి తీసుకు వచ్చాడు అనే టాక్ వినిపిస్తుంది. ప్రమోషన్ కోసం హైదరాబాద్ రాని విజయ్ ఇప్పుడు పార్టీకి హైదరాబాద్ రావడం ఏంటో అంటూ కొందరు విమర్శిస్తున్నారు.ప్రమోషన్ విషయంలో అస్సలు ఆసక్తి చూపించని విజయ్ హైదరాబాద్ కు ప్రత్యేకంగా వారిసు సినిమా యొక్క సక్సెస్ పార్టీకి వచ్చాడా లేదంటే ఏదైనా సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చి వారిసు సినిమా యొక్క సక్సెస్ పార్టీ లో పాల్గొన్నాడా అంటూ చర్చ జరుగుతోంది.తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందిన వారిసు/వారసుడు సినిమాలో విజయ్ కి జోడీగా రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించింది.తమిళనాట ఈ సినిమా సాధిస్తున్న వసూళ్లతో దిల్ రాజు ముందు ముందు మరిన్ని తమిళ సినిమాలు నిర్మించాలని కోరుకుంటున్నాడు అంటూ ఆయన ఆఫీస్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు.

## ప్రపంచంలో ఈ ఘనత అందుకున్న ఓకే ఒక్క దర్శకుడు



సినీ ప్రపంచం లో జేమ్స్ కామెరూన్ గురించి తెలియని వారు ఉండరు. ఆయన సృష్టించిన అద్భుతాలని తెరపై వీక్షించని వారు కూడా ఉండరు. వరల్డ్ టాప్ దర్శకుల లిస్టు తీసుకుంటే అందులో కచ్చితంగా టాప్ 5లో జేమ్స్ కామెరూన్ కచ్చితంగా ఉంటాడు. ఆయన చేసిన సినిమాలు తక్కువే అయిన వాటితో చేసిన అద్భుతాలు మాత్రం ప్రపంచం మొత్తం చూసింది. టైటానిక్ మూవీ ఇప్పటికి ఒక ఐకానిక్ సినిమాగా వరల్డ్ మూవీ హిస్టరీలో నిలిచిపోయింది.ఆ సినిమా ఎంతో మంది దర్శకులకి ఒక రిఫరెన్స్. కథని నేరేట్ చేసే సమయంలో ప్రతి ఫ్రేమ్ ప్రతి లైన్ లో మనం చెప్పాలనుకునే థీమ్ ఏంటి అనేది ఆడియన్స్ కి అండర్ కరెంట్ గా అర్థం కావాలని భావించే దర్శకుడు జేమ్స్ కామెరూన్.ఇదిలా ఉంటే తాజాగా ఆయన నుంచి వచ్చిన అవతార్ 2 మూవీ సినీ చరిత్రలో అత్యధిక కలెక్షన్స్ సొంతం చేసుకున్న చిత్రంగా నిలిచింది. ఏకంగా 16 వేల కోట్లకి పైగా ఈ మూవీ రాబట్టింది.ఇదిలా ఉంటే ప్రపంచ సినీ చరిత్రలో ఏకంగా మూడు సార్లు 2 బిలియన్ డాలర్స్ గ్రాస్ క్లబ్ ని టచ్ చేసిన సినిమాల జాబితాలో 6 మూవీస్ ఉంటే అందులో జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన సినిమాలే మూడు ఉండటం విశేషం.1997లో ఆయన దర్శకత్వంలో వచ్చిన టైటానిక్ మూవీ మొదటిసారిగా 2 బిలియన్ డాలర్స్ ని సొంతం చేసుకున్న చిత్రంగా నిలిచింది.

# చిరంజీవికి 1000 కోట్ల స్టామినా ఉందా..?



వాల్తేరు వీరయ్య సినిమా చూసిన మెగా ఫ్యాన్స్ వింటేజ్ చిరు మళ్లీ కనిపించాడని ఖుషి అయ్యారు. అంతేకాదు సినిమాను సూపర్ డూపర్ హిట్ చేశారు. కానీ కొంతమంది ప్రేక్షకులు మాత్రం వాల్తేరు వీరయ్య గురించి నెగిటివ్ గా మాట్లాడారు. సినిమాలో చిరంజీవి ఏం చేశాడని అంటున్నారు. అయితే అలాంటి వారికి తన మార్క్ ఆన్సర్ ఇచ్చారు దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ. వాల్తేరు వీరయ్య సినిమా మరోసారి చిరంజీవి స్టామినా ఏంటో ప్రూవ్ చేసిందని అన్నారు.అంతేకాదు సినిమాలో కథ లేదని.. చిరంజీవి గురించి నెగిటివ్ గా మాట్లాడే వారికి ఆయన వ్యూజులు ఎగిరిపోయే విషయం చెప్పారు. ఈ వయసులో అలా చేయడం కష్టమని అన్నారు.అంతేకాదు చిరుతో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న సినిమా మంచి కథతో తీస్తే తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ లో అది 1000 కోట్లు కలెక్ట్ చేస్తుందని అన్నారు. చిరంజీవికి ఆ స్టామినా ఉందని.. చిరుకి సరైన సినిమా పడితే రికార్డులు కొల్లగొడతారని అన్నారు తమ్మారెడ్డి భగర్ద్వాజ.సంక్రాంతికి వచ్చిన రెండు సినిమాలు మంచి రెవిన్యూ తెచ్చాయని. సినిమా పరిశ్రమకు అది మంచి ఉత్సాహం ఇచ్చిందని అన్నారు. చిరంజీవి బాలకృష్ణ ఎవరి స్టామినా వారిది.. ఇద్దరు ఒకేసారి వచ్చి హిట్ కొట్టారని అన్నారు తమ్మారెడ్డి. సంక్రాంతికి రిలీజైన వాల్తేరు వీరయ్య వీర సింహా రెడ్డి సినిమాలతో మెగా నందమూరి ఫ్యాన్స్ మధ్య గొడవ మొదలైంది. రెండు సినిమాలు విజయం సాధించడంతో ఇద్దరి హీరోల ఫ్యాన్స్ సైలెంట్ అయ్యారు. ఒకవేళ ఒక సినిమా హిట్టై.. మరో సినిమా ఫ్లాప్ అయితే మాత్రం పరిస్థితి వేరేలా ఉండేది. మన హీరోల స్టామినా ఇదే అని ఫిక్స్ అవడం కష్టమని సరైన సినిమా పడితే వారు కూడా 1000 కోట్ల దాకా కలెక్ట్ చేస్తారని తమ్మారెడ్డి అన్నారు. వీర సింహా రెడ్డితో బాలయ్య గర్జిస్తే.. వాల్తేరు వీరయ్యగా చిరు మెగా స్టామినా మరోసారి ప్రూవ్ చేశారు. ఈ రెండు సినిమాల మధ్య పోటీ ఆడియన్స్ లో ఆసక్తిని కలిగించింది. ఫ్యాన్స్ కొట్లాటలు ఎలా ఉన్నా.. కామన్ ఆడియన్ మాత్రం రెండు సినిమాలను సూపర్ గా ఎంజాయ్ చేశారు.

# ధమాకా ఇన్ని డిలీట్ సీన్స్ ఏంటి సామీ..!



ఒక సినిమా పేపర్ మీద అనుకున్న దాని కంటే తెర మీద చూసినప్పటికీ చాలా డెవలప్ మెంట్స్ జరుగుతాయి. ఉన్నది ఉన్నట్టుగా రాసుకున్నది తీయడమే కాదు కొన్ని అప్పటికప్పుడు కూడా తీస్తారు. సినిమా మొదలైనప్పటి నుంచి రిలీజ్ అయ్యేంత వరకు ఉన్న రష్ లో ఏది ఉంచాలి ఏది తుంచాలి అన్నది ఎడిటర్ డైరెక్టర్ పడే పాట్లు అన్నీ ఇన్నీ కావు. అయితే ఈ క్రమంలో మరీ ఎక్కువ రన్ టైం తో వచ్చి రిస్క్ ఎందుకని కొంతమంది దర్శకులు కొన్ని సీన్స్ అది కూడా సినిమా కథకు ఎఫెక్ట్ కావు అనిపించని ట్రిం చేస్తారు.అలాంటి సీన్స్ అన్ని కలిపి డిలీటెడ్ సీన్స్ అని తర్వాత యూట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేస్తారు. అయితే రీసెంట్ గా వచ్చిన ధమాకా సినిమాలో చాలా సీన్స్ ట్రిం చేసినట్టు అనిపిస్తుంది.సినిమా రిలీజై సూపర్ హిట్ కాగా సినిమాలోని డిలీటెడ్ సీన్స్ అంటూ మేకర్స్ కొన్ని సీన్స్ రిలీజ్ చేస్తున్నారు. ధమాకా సినిమా విషయంలో ఈ డిలీటెడ్ సీన్స్ ఎక్కువయ్యాయని టాక్. సినిమా రన్ టైం ను దృష్టిలో పెట్టుకుని కొన్ని సీన్స్ డిలీట్ చేసినా ధమాకా విషయంలో అవి ఎక్కువ అయ్యాయని అంటున్నారు.అయితే ఈ డిలీటెడ్ సీన్స్ అన్ని సినిమా కథకు ఎఫెక్ట్ కాకుండా ఉండడం.. కామెడీ సీన్స్ అవడం వల్ల డిలీట్ చేయాల్సి వచ్చింది. ఇందులో విశేషం ఏంటంటే ఒక సీన్ లో డైరెక్టర్ నక్కిన త్రినాథరావు కూడా ఉన్నాడు. కానీ ఆయన సీన్ కూడా అవసరం లేదనిపించి డిలీట్ చేశారు. మొత్తానికి డిలీటెడ్ సీన్స్ లో కూడా ధమాకా ఓ డిఫరెంట్ రికార్డ్ సృష్టించేలా ఉంది.చాలా సినిమాలు ఇలా చాలా సీన్స్ ట్రిం చేసి ఉన్నా ధమాకా సినిమా యూనిట్ మాత్రమే వాటినన్నిటినీ యూట్యూబ్ లో పెడుతూ మాస్ రాజా ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు. రవితేజ మార్క్ మాస్ ఎంటర్టైనర్ గా వచ్చిన ధమాకా బాక్సాఫీస్ దగ్గర ఆయన స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేసింది. శ్రీలీల హీరోయిన్ గా నటించిన ధమాకా సినిమాకు భీమ్స్ మ్యూజిక్ హైలెట్ గా నిలిచింది. 100 కోట్ల ధమాకాతో సూపర్ జోష్ లో ఉన్న రవితేజ ఈమధ్యనే సంక్రాంతికి వాల్తేరు వీరయ్యతో కూడా మరో 100 కోట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

# టాలీవుడ్ యువ హీరో ఆత్మహత్య



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరో ఉదయ్ కిరణ్ ఆత్మహత్యని ఎవరూ కూడా మరిచిపోలేరు. సినిమా ఇండస్ట్రీలో సరైన అవకాశాలు రాకపోవడంతో ఆత్మహత్యకి పాల్పడ్డాడు అని అప్పట్లో చాలా కథనాలు వినిపించాయి. అయితే అతని మరణానికి అసలు కారణం ఏంటి అనేది ఎవరికి తెలియదు. ఇక బాలీవుడ్ హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మరణం కూడా దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. హీరోగా మంచి ఫేమ్ ఉన్న సమయంలోనే సుశాంత్ ఆత్మహత్య చేసుకోవడం వెనుక ఏవో బలమైన కారణాలు ఉన్నాయని అందరూ భావించారు. అయితే సినిమాల కంటే ప్రేమ విఫలం కావడంతోనే ఒత్తిడి ఎక్కువై ఒంటరితనం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు అని అందరూ భావిస్తున్నారు. అయితే డ్రగ్స్ కి బానిసై చనిపోయాడని కూడా చెప్పేవారు ఉన్నారు.అతనికి డ్రగ్స్ అలవాటు ఉందని చనిపోయిన తర్వాత తెలిసింది. ఇదిలా ఉంటే టాలీవుడ్ లో మరో యువనటుడు సుదీర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. కుందనపు బొమ్మ అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన సుదీర్ తర్వాత అడపాదడపా కొన్ని సినిమాలలో నటించాడు.షూట్ అవుట్ ఎట్ ఆలేరు అనే వెబ్ వెబ్ సిరీస్ లో కూడా నటించాడు. ప్రస్తుతం అతను విశాఖలో ఉంటున్నాడు. అయితే ఏమైందో ఏమో అర్ధంతరంగా ఈ రోజు ఆత్మహత్య చేసుకున్నాడు. నటుడిగా అవకాశాలు రాకపోవడం వలన చనిపోయాడా లేక వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. కుందనపు బొమ్మ సినిమాతో సుదీర్ తో కలిసి నటించిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ హీరో సుధాకర్ కొమాకుల తన పేస్ బుక్ లో అతని ఆత్మహత్యని నిర్ధారించాడు.అతను చనిపోయాడు అనే వార్త ఇప్పటికి నమ్మశక్యంగా లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

# హరీష్ శంకర్ పంచ్ అదిరింది!



కరోనా పుణ్యమా అని ఓటీటీలకు దేశ వ్యాప్తంగా భారీ డిమాండ్ పెరిగిపోయింది. ఆడియన్స్ థియేటర్లకు రావడం కంటే ఇంట్లో కూర్చునే ఇంటిల్లి పాదికి సినిమా చూపించేస్తున్నారు. దీంతో ఓటీటీలకు మునుపెన్నడూ లేనంతగా డిమాండ్ పెరిగిపోయింది. దీంతో చాలా మంది పేరున్న దర్శకులు కూడా సినిమాలని పక్కన పెట్టి ప్రముఖ ఓటీటీలకు వెబ్ సిరీస్ లు చేస్తున్నారు. భారీ స్థాయిలో కంటెంట్ ని జనరేట్ చేస్తున్నారు.అయితే ఇది ఉత్తరాది దర్శకులు మాత్రమే పరిమితం అవుతోంది. కారణం ఓటీటీ ప్లాట్ ఫామ్ లలో వుండే కంటెంట్ హెడ్ లు. ప్రతీ ఓటీటీలోనూ వీరిదే ఆధిపత్యం.. వీరికి కంటెంట్ పై కనీస అవగాహన వుండదు.. దేన్ని సెలెక్ట్ చేయాలో కూడా తెలియదు. కానీ ఎలాంటి నాలెడ్జ్ లేకుండానే ప్రముఖ ఓటీటీల్లో కంటెండ్ హెడ్ లుగా చలమణీ అవుతున్నారనే విమర్శలు గత కొంత కాలంగా వినిపిస్తున్నాయి. ఆ కారణంగానే తెలుగు దర్శకులు ఓటీటీల వైపు తొంగి చూడటం లేదని తెలుస్తోంది.తెలుగు దర్శకుల్లో క్రిష్ జాగర్లమూడి నాగ్ అశ్విన్ తరుణ్ భాస్కర్ వంటి దర్శకులు ఓటీటీలకు వెబ్సిరీస్ లని అందించారు. కానీ ఉత్తరాది వారి తరహాలో మాత్రం సక్సెస్ కాలేకపోయారు. మళ్లీ అటు వైపు అడుగులు వేయడానికి ఇష్టపడటం లేదు కూడా. కారణం ఏంటంటే ఓ దర్శకుడు కథ చెప్పాలన్నా ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆఫీసుల్లో గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి. అది చాలా మంది పేరున్న దర్శకులకు చిరాకు తెప్పిస్తోందట.ఆ కారణంగానే స్టార్ డైరెక్టర్స్ ఓటీటీల్లో క్రేజీ వెబ్ సిరీస్ లు చేయాలని వున్నా గంటల తరబడి వేయిట్ చేయలేక అటు వైపు వెళ్లడానికి ఇష్టపడటం లేదని తెలుస్తోంది. ఈ విషయంలో కంటెంట్ హెడ్ ల ప్రవర్తన వారు వ్యవహరిస్తున్న తీరుపై స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.డైరెక్ట్ గా ఓటీటీ కంటెంట్ హెడ్ లనే టార్గెట్ చేస్తూ హరీష్ శంకర్ తూటాలు పేల్చడం ఆసక్తికరంగా మారింది. ఓటీటీల్లో కంటెంట్ హెడ్ లు అని పిలవబడే వారు తమ హోదాని ఎంజాయ్ చేస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com